అగ్నిప్రమాద బాధితుడికి సాయినాథ్ శర్మ ఆర్థికసహాయం

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరు మండల కేంద్రం కడప-హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కన మద్దూరి సుబ్బయ్య పేరుతో బేకరి దుకాణాన్ని నడుపుకుంటున్న తెలుగుదేశం పార్టీకి చెందిన నిస్వార్థ కార్యకర్త మద్దూరి బాబు బేకరి దుకాణం శుక్రవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధం కావడంతో రెక్కాడితే గాని డొక్కాడని బాబు కుటుంబం వీధిన పడింది. దాదాపు నలభై లక్షల రూపాయల వరకు సామాగ్రి విద్యుత్‌కి ఆహుతి అయిపోయింది. తన ఇంట్లో వివాహానికి అప్పుగా తెచ్చుకున్న పది లక్షల రూపాయల నగదు సైతం అగ్నికి ఆహుతి కావడంతో బాబు కుటుంబం తల్లడిల్లి పోతోంది. బాబు కుటుంబానికి జరిగిన నష్టాన్ని కష్టాన్ని చెన్నూరు లోని తన అభిమానుల ద్వారా తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు తెలుగు నాడు ప్రజా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ శనివారం మధ్యాహ్నం చెన్నూరుకు వచ్చి దగ్ధమైన దుకాణాన్ని అగ్నికి ఆహుతైన అందులోని బేకరి సామాగ్రిని చూసి చలించిపోయారు. తక్షణమే తాత్కాలిక సహాయం కింద చెన్నూరు గ్రామ పంచాయతీ నాయకులు పొట్టిపాటి ప్రతాప్ రెడ్డి , ప్రసాద్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో బాబు కుటుంబానికి తాత్కాలికంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అక్కడికక్కడే అందించారు. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పెద్ద ప్రమాదం సంభవించి బాబు కుటుంబానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీని నమ్ముకుని ఉన్న బాబు కుటుంబానికి జరిగిన నష్టం కష్టం చూసి తన వంతు సహాయం చేస్తున్నన్నారు. బాబు కుటుంబానికి భవిష్యత్తులో మరింత సహాయం చేయనున్నట్లు చెప్పారు. ఈ మేరకు మండల రెవిన్యూ అధికారులతో విద్యుత్ అధికారులతో సాయినాథ్ శర్మ మాట్లాడి బాబు కుటుంబానికి తగిన సహాయం చేయాలని కోరారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దబుద్ది శివప్రసాద్, జనార్దన్ రెడ్డి, రాజారెడ్డి, గురు మహేశ్వర రెడ్డి, శ్రీనివాసులు జనార్దన్, బ్రహ్మయ్య, రాము, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువులతోపాటు క్రీడలు కూడా ముఖ్యమే

విశాలాంధ్ర - కమలాపురం : గ్రంథాలయం శాఖలో శనివారం వేసవి శిక్షణ శిబిరాలు భాగంగా గ్రంథాలయ శాఖ అధికారి ఎస్.నాగాంజలి దేవి ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైన్స్ ఉపాధ్యాయుడు ఎస్. డేవిడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులతో పాటు విద్యార్థులకు క్రీడలు కూడా ముఖ్యమేనా అని ముఖ్య అతిథి అన్నారు. చిన్నారులకు విద్యార్థుల చరవాణి అందించకూడదని చిన్నారులు విద్యార్థులకు సంబంధిత వయసును తల్లిదండ్రులు గమనించి వారికి కావాల్సిన మంచి పుస్తకాలు క్రీడా సామాగ్రి అందించి చిన్నారులు ప్రోత్సహించాలన్నారు. సమ్మర్ క్యాంపులో భాగంగా 45 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కాగా విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానం గురించి నీతి కథలను సామెతలను తెలియజేశారు. అనంతరం స్థానిక వివేకానంద హై స్కూల్ (ప్రైవేటు పాఠశాల) క్రీడా మైదానంలో విద్యార్థులకు క్రీడా పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం శాఖ సిబ్బంది పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీలో ఉంటే ఇష్టం వచ్చినట్టు ఆక్రమించవచ్చా సిపిఐ

విశాలాంధ్ర-బద్వేల్ : గోపవరం మండల పరిధిలోని విలువైన ప్రభుత్వ భూములను అధికార పార్టీ నాయకుల నుండి కాపాడి అర్హులైన పేదలకు అందించాలని సర్వేనెంబర్ 234 లో అధికార పార్టీ నాయకుల భూ దాహ ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఐ బద్వేల్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య లు మాట్లాడుతూ గోపవరం మండల పరిధిలో అసైన్మెంట్ కమిటీ జరగకముందే అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వ భూములు వేసి చదును చేసి ఈ భూములు మావి అంటూ చుట్టూ పెన్సింగ్ లతో హద్దులు ఏర్పరచుకుంటూ ఎకరాలకు ఎకరాలు భూములను తమ సొంతం చేసుకుని ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. రెవిన్యూ రికార్డులలో అదే సర్వే నంబర్లో 109 ఎకరాలు ప్రభుత్వ భూమిగా ఉన్నదని కానీ నేడు ప్రస్తుతం ఉన్న రెవెన్యూ సిబ్బంది దాన్ని తప్పుచే ప్రయత్నం చేస్తున్నారని దీనికి అనేక సాకులు చెబుతూ గతంలో ఉన్నవాళ్లు పట్టాలు ఇచ్చారు అని అంటున్నారు తప్ప అవి ఎందుకు ఇంతవరకు ఆన్లైన్ లోకి ఎక్కలేదు సమాధానం చెప్పడం ఎందుకు దాట వేస్తున్నారని వారు ప్రశ్నించారు. కబ్జాల వెనక బలమైన నాయకుల హస్తం రెవిన్యూ సిబ్బంది లోపాయి కారీ ఒప్పందం ఉన్నాయనీ లేనిపక్షంలో రెవెన్యూ సిబ్బంది సహకారం లేకుంటే ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వ భూమిని చదును చేస్తూ చుట్టూ ఫెన్సింగ్ ఎలా వేశారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా బద్వేల్ ఆర్డీవో గోపవరం మండల తాసిల్దార్ తక్షణమే ఈ భూమిపైన జోక్యం చేసుకొని ఈ భూమిని ఆక్రమనల నుండి కాపాడి అర్హులైన పేదలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా పంచాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పార్టీ అర్హులకు పంచుతామని హెచ్చరించారు. ఈ పర్యటనలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్యలతో పాటు కార్యవర్గ సభ్యులు నరసింహ మండల సహాయ కార్యదర్శి ప్రభాకర్ నాయకులు కాకి మల్ల సుబ్బరాయుడు, మునిరత్నం, వెంకట్రాయులు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఏఐసిసి నెంబరు బండి జకరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఏ సత్తార్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సుమంత్ కుమార్ మాట్లాడుతూ కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీతో విజయకేతన ఎగురవేసింది. బిజెపి పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, మతోన్మాద చర్యలు చేసినా అధికార దుర్వినియోగం చేసి మంచినీళ్ల ప్రాయంగా డబ్బు ఖర్చుపెట్టిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను పూర్తిగా నెరవేరుస్తుంది. మత ప్రమేయం లేకుండా సెక్యులర్ విధానాలు పాటించి అందరికీ సమన్యాయం చేస్తుంది. మైనారిటీలకు రిజర్వేషన్లను పునరుద్ధరుస్తుంది. పరిపాలన గాడిలో ఉంచి గత బిజెపి ప్రభుత్వం చేసిన అవినీతి చర్యలను రూపుమాపడ మే కాకుండా 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ను అందిస్తుంది. మహిళలకు ప్రభుత్వ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుంది. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం బిజెపి పార్టీని దక్షిణాదికి రాకుండా అధికారం ఇవ్వకుండా ఉత్తరాదికి మాత్రమే పరిమితం చేసింది. ఇక ఉత్తరాదిలో కూడా ఆ పార్టీ విధానాలతో విసిగిపోయిన ప్రజలను మమేకం చేసి ఏకం చేసి ఉత్తరాదిలో బిజెపి పార్టీని కాంగ్రెస్ పార్టీ తుడిచి పెట్టేలా చేస్తుందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను ప్రజా పోరాటాలను అణచివేసే విధంగా బ్రిటిష్ వాడి నియంతకు మించిఉద్యమాలను, పోరాటాలను జరగనివ్వకుండా జీవో నంబర్ ఒకటి చీకటి జీవోను హైకోర్టు రద్దు చేయడం ప్రతిపక్షాల ప్రజాస్వామ్య విజయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, బలోపేతం చేయడానికి అందరమూ కలిసి పనిచేస్తామన్నారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేశు, జిల్లా ప్రధాన కార్యదర్శులు అయ్యవారయ్య, కదిరి ప్రసాద్, లేబర్ సెల్ జిల్లా అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, బందెల ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

దానధర్మాలతోనే మానవునికి మనుగడ

జామియా నూరుల్లా ట్రస్టు అధినేత క్వారి అబ్దుల్‌సుబాన్



విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ప్రపంచంలో మనిషి ప్రశాంతంగా పవిత్రంగా మనుగడ చెందాలంటే దానధర్మాలు చేయాలని జామియా నూరుల్లా ట్రస్టు అధినేత క్వారీ అబ్దుల్ సుబాన్ అన్నారు. రెండో శనివారం కావడంతో ఒంటిమిట్ట మండలంలోని నూరాబాద్ మదరసాలో మజమ్‌లకు, ఇమామ్‌లకు నిరుపేదలకు దానధర్మాలు చేశారు. ముఖ్యంగా మసీదులోని మౌజమ్‌లకు రూ.వెయ్యి, బియ్యం, గోధుమపిండి, ఉప్పు అందరికీ ఇవ్వడం జరిగింది. ఒంటిమిట్ట మండలం, నందలూరు మండలం, సిద్ధవటం మండలంలో ప్రభుత్వ సహకారం అందని వారికి మహిళలకు, వృద్ధులకు రూ.500లు నగదు, బియ్యం, గోధుమపిండి, ఉప్పు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం సంపాదించినదాంట్లో సగం డబ్బులు దానధర్మాలు చేయాలని ఇది అల్లా ఆజ్ఞ అని అన్నారు. ఒక వరిగింజ వేస్తే నూరు వడ్ల గింజలు మొలుస్తాయని అందుకు నిదర్శనం అదేనని ఆయన తెలిపారు. మనిషికి సాయం చేయకపోతే ఎవరు చేస్తారని మనిషే దైవం రూపంలో వచ్చి సాయం చేసేవిధంగా గుణాన్ని అవలంబించుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో షఫీ, బిలాల్, పేదలు, మైజమ్‌లు, ఇమామ్‌లు పాల్గొన్నారు.

నేడు ఉచిత షుగర్ పరీక్షలు

విశాలాంధ్ర-పులివెందుల రూరల్: స్థానిక దినేష్ నర్సింగ్‌హోమ్ (డాక్టరు ఈసీ గంగిరెడ్డి ఆసుపత్రి) లో ఆదివారం షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత పరీక్షలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. పరీక్షల అనంతరం ప్రముఖ చక్కెర వ్యాధి నిపుణులు హర్షవర్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో సలహాలు సూచనలు ఇస్తారన్నారు. పరీక్షలకు హాజరయ్యే వారు పరగడుపున ఏమీ తినకుండా రావాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177 సెల్ నంబరును సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ దినేష్‌రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చుక్కల భూములను 22 ఏ లో ఉన్న భూములను నిషేధిత జాబితా నుండి తొలగించినందువల్ల లక్షలాది మంది రైతులు ఆనందాన్ని వ్యక్త చేయడం జరుగుతున్నది. అందులో భాగంగా పి. నాగార్జున రెడ్డి అడ్వైజర్ టు గవర్నమెంట్ పంచాయతీరాజ్ డెవలప్మెంట్ మరియు నీటి సంఘం ప్రెసిడెంట్ ఓబన్న కోటా ప్రసాద్ లక్కినేని ఓబయ్య, జెకె హుస్సేన్ పీరా, వార్డ్ మెంబర్ ఓబయ్య, ఎక్స్ఆర్మీ వెంకటసుబ్బయ్య, రమణ, మహిళలు కూడా పాల్గొని వారు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

హెూమ్‌గార్డు నుంచి రక్షణ కల్పించండి

ఎస్పీ అన్బురాజన్‌కు చిన్నారుల మొర

విశాలాంధ్ర-పులివెందుల: తమకు వేముల పోలీస్‌స్టేషన్‌లో హెూమ్‌గార్డుగా పనిచేస్తున్న భాస్కర్ నుంచి రక్షణ కల్పించాలని ఎస్పీ అన్బురాజన్‌కు చిన్నారులు మొరపెట్టుకున్న ఉదంతం శనివారం పులివెందుల పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పులివెందుల పట్టణంలో నగరిగుట్టలో కోనేటి సుంకమ్మ నివాసముంటోంది. ఈమెకు సంతానం లేనికారణంగా వాణి అలియాస్ సోనియాను దత్తత తీసుకుంది. సోనియాకు ముండ్ల చంద్రశేఖర్‌తో వివాహమైంది. వివాహానంతరం వారికి ముండ్ల యశోధర, మండ్ల దరనేష్ అను ఇరువురు సంతానం. ఇదిలావుండగా వీరి తండ్రి చంద్రశేఖర్ మద్యానికి బానిసై ఎక్కడికో దేశాటన వెళ్లాడు. భార్య సోనియా అనారోగ్యంతో చనిపోయింది. యశోధర, దరనేష్‌లు ఇంటిపెద్దలను కోల్పోయిన సందర్భంగా వీరి అమ్మమ్మ సుంకమ్మ వద్ద ఉంటూ వచ్చారు. సుంకమ్మ కూడా అనారోగ్యానికి గురికావడంతో మనుమడు ధరనేస్ ఆమెను ఆసుపత్రికి తీసుకెళుతూ వస్తుంటాడు. సుంకమ్మకు వృద్ధాప్యం మీదపడటంతో తన మనమడు ధరనేష్ మైనరైనందు వల్ల తమకు గల ఆస్తి సంరక్షుడిని చూసుకుని ఆస్తినంతా 2015లో ఆ పిల్లవాడి పేరుమీద వీలునామా రాయించారు. ధరనేష్ మైనరుకావడం వల్ల సుంకమ్మను ఆసుపత్రికి తీసుకెళ్లడం కష్టంగా భావించిన సమీప బంధువులు కొలిమిగుండ్ల భాస్కర్ (హెూమ్‌గార్డు)ను పిలిపించుకుని తనను ఆసుపత్రికి తీసుకెళ్లమని కోరగా అతను కూడా సరే అన్నాడు. ఇలా కొంత కాలం తర్వాత భాస్కర్ అత్తగారైన కుంబ లక్ష్మీదేవిని ప్రొద్దుటూరు నుంచి పిలిపించుకున్నాడు. సుంకమ్మ ఇంటిలో ఆమెను ఉంచి ఆమె యోగక్షేమాలు చూసుకుంటూ ఉండమని చెప్పారు. భాస్కర్ అత్త లక్ష్మీదేవి ఎలాగైన సుంకమ్మ నుంచి పిల్లలను దూరం చేసి ఆస్తిని కాజేయాలనే దురాశతో ఇంటి నుంచి పిల్లలను వెళ్లగొట్టారు. సుంకమ్మను పిల్లలను కలవడానికి కూడా వీలులేకుండా లక్ష్మీదేవిని కాపలా ఉంచాడు. 2023 మార్చి 1వ తేదీన సుంకమ్మ గుండెపోటుతో మరణించిందని భాస్కర్, లక్ష్మీదేవిలు ఇరుగుపొరుగు వారికి తెలియజేశారు. అలాగే పిల్లలకు కూడా సుంకమ్మ చనిపోయిందని తెలియజేశారు. సుంకమ్మ చనిపోయిన రాత్రే భాస్కర్, లక్ష్మీదేవిలు హడావిడిగా తిరుగుతున్నారని, సుంకమ్మ మరణంపై అనుమానం ఉందని ఇరుగుపొరుగు వారు చర్చించుకోవడం కన్పించింది. సుంకమ్మ పార్థివదేహంపై గాయం చూసి పిల్లలు భాస్కర్, లక్ష్మీదేవిలు చంపి ఉంటారని అనుమానంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కానీ ఇంత వరకు హెూమ్‌గార్డుపై ఎలాంటి చర్యలు తీసుకోగపోగా నాపైనే ఫిర్యాదు చేస్తారా అంటూ ఎవరితో చెప్పుకుంటారో చెప్పుకోండి నన్ను ఏమీ చేయలేరని పిల్లలను భాస్కర్ బెదిరించాడు. పోలీస్ అధికారులు కూడా భాస్కర్‌కు వత్తాసు పలుకుతూ చర్యలు తీసుకోలేదన్న విషయం చర్చనీమాంశమైంది. శనివారం కొంత మంది పెద్దమనుషుల సమక్షంలో భాస్కర్‌ను పిలిపించి పిల్లలు ఇంటిపెద్దను కోల్పోయి అనాధలుగా ఉన్నారని, పిల్లలకు రావాల్సిన మూడు ఇళ్లు 25 తులాల బంగారు. రూ.10లక్షల నగదు తీసుకుని పిల్లలను ఇబ్బంది పెడుతున్నావని పిల్లల సొమ్ము వారికి ఇవ్వాలని పెద్దమనుషులు కోరగా వారికి ఏ సంబంధం, ఆస్తి అంతా నాదే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండంటూ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ హెూమ్‌గార్డ భాస్కర్ ఈ మధ్యకాలంలో తనదే ఆస్తి అంటూ అందుకు సంబంధించి నకిలీ డాక్యుమెంటు పోర్జరీ సంతకాలు సృష్టించాడు. ఇంత చేసినా కూడా మేకపోతు గాంభీర్యం, హెూమ్‌గార్డు అన్న అహంకారంతో పోలీసులు అండదండలు పుష్కళంగా ఉన్నాయని అహంకారంతో వ్యవహరిస్తున్నాడు. శనివారం యశోధర, ధరనేష్‌లు మీడియా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని పత్రికా విలేకరులకు విన్నవించారు. మానవతా దృక్పతంతో పత్రికా విలేకరులు స్పందించి హెూమ్‌గార్డు భాస్కర్‌ను వివరణ కోరగా నా ఇష్టమొచ్చినట్లు నేను చేసుకుంటాని మీకు చేతనైంది చేసుకోండని ఎస్పీ కూడా చెప్పకున్నా నాకేమికాదంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. దీనిపై ఎస్పీతో పాటు జిల్లా సర్వోన్నతాధికారులు స్పందించి పిల్లలకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వచ్చే ఎన్నికల్లో దేశమంతటా కర్నాటక ఎన్నికల ఫలితాలే:తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వచ్చే ఎన్నికల్లో దేశమంతటా కర్నాటక ఫలితాలే వస్తాయని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి స్పష్టంచేశారు. మోదీ వ్యతిరేక విధానాలకు కన్నడుగులు కత్తెరేసి కాంగ్రెస్‌కు పట్టం కట్టడం ఓ తార్కాణమన్నారు. ఈ ఎన్నికల ఫలితాలను చూస్తే ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీకి డిపాజిట్లు కూడా దక్కవని వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ తాము మొదట నుంచి కర్నాకలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఊహించామన్నారు. తాము ఊహించిందే కన్నడుగులు నిజంచేశారన్నారు. కర్నాటలో కాంగ్రెస్ గెలుపు దేశ రాజకీయాలకు మలుపు అన్నారు. కర్నాటక ఎన్నికల ఫలితాలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రభావం చూపుతుందన్నారు. ఈ ఏడాది జరుగబోయే రాజస్థాన్, చత్తిస్‌ఘడ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో పాదయాత్ర సత్ఫలితాలను ఇచిందనడానికి కర్నాకట పలితాలు నిదర్శనమన్నారు. వచ్చే ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో జరుగబోయే అటు అసెంబ్లీ ఇటు లోక్‌సభ ఎన్నికల్లో కూడా కర్నాటక ఎన్నికల ఫలితాతు తీవ్రప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. రాగల రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ పూర్వవైభవం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. దేశమంతటా బీజేపీ ప్రభుత్వానికి ఎదురుగాలి వీస్తోందన్నారు. ఇందుకు మోదీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధనాలు ఓ ఉదాహరణ అన్నారు. జీఎస్టీ అమలు చేయడం ద్వారా పేదలు, సామాన్యులు, మధ్య తరగతి పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇకపోతే నిత్యావసరాల ధరలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ సిలెండరు ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. బీజేపీ అధికారం చేపట్టేనాటికి సిలెండరు ధర రూ.700లు ఉండేదని, ఈ 8ఏళ్ల బీజేపీ పాలనలో రూ.1200లు చేరిందన్నారు. ఈ తరహా పెంపుదల చూస్తే ముమ్ముందు వంట గ్యాస్ సిలెండరు ధరలు మరింత ప్రియమయ్యే అవకాశం స్పష్టమవుతోందన్నారు. ఏపీ ప్రజలు కాంగ్రెస్‌పార్టీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. ముఖ్యమంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహెూదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యత, కడపకు ఉక్కు పరిశ్రమ, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, దుగరాజపట్నం ఓడరేవు, అన్నిటి మించి రాయలసీమ, ఉత్తరాంధ్ర వెనుకబడిన జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహాలో అభివృద్ధి ప్యాకేజీ ఇవన్నీ నెరవేరుతాయన్నారు. కాబటి కర్నాటక తరహాలోనే ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా కాంగ్రెస్‌పార్టీకి పట్టంకడతారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. శనివారం పట్టణంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన అనంతరం మున్సిపల్ కమీషనర్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రొద్దుటూరు నియోజికవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. రూ.53కోట్లతో మార్కెట్ నిర్మాణం, రూ.120కోట్లతో సురక్షిత మంచినీటి పథకం, రూ.53కోట్లతో రామేశ్వరం-ఆర్టీపీపీ రోడ్డు, రూ.65కోట్లతో మొదటి విడత వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల పనులు, దాదాపు రూ.4కోట్లతో గాంధీపార్క్ అభివృద్ధి, రూ.24కోట్లతో ఆర్ట్స్ కళాశాల నూతన భవణాలు, రూ.160కోట్లతో ప్రధాన కాలువల ఆధునీకరణ పనులు త్వరలో చేపడ్తామని, అలాగే రూ.120కోట్లతో పైప్‌లైన్ల మార్పులను త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధి చూస్తూ విమర్శలు చేయడం ప్రతిపక్షాలకే చెల్లు అన్నారు. ఎన్నికలు ఏడాది కాలం ఉన్నందున అరోగ్యకరమైన రాజకీయాలు చేయాలని ప్రతిపక్షాలకు హితవుపలికారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, నాగరాజు, రాయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైకాపా ప్రభుత్వంది ఆరాచక పాలన:పుట్టా

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని ముడమాల పంచాయతీలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ ఇంచార్జ్ పుట్టాసుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వైకాపా ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను వివరించారు. అనంతరం ప్రజల సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అరాచక అవినీతి పాలనను కొనసాగుతుందని, దౌర్జన్యాలు, భూకబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇసుక, మద్యం కుంబకోణంలో నాయకులు ఉన్నారని ఆరోపించారు. ఏ గ్రామానికి వెళ్లిన వైకాపా పాలనతో ప్రజలు విసిగిపోయారని, తమకు అపూర్వ స్పందన వస్తుందని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యం అన్నారు. అదేవిధంగా ముడమాల గ్రామానికి సొంత నిధులతో ఆర్వో ప్లాంట్, గ్రామానికి కావాల్సిన అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. అసైన్‌మెంట్ కమిటీ ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి భూమిని అందిస్తామని, వైకాపా నాయకులు ఆక్రమించిన భూములను తీసేస్తామన్నారు. వైకాపా ప్రభుత్వం విధ్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. విద్యుత్, ఆర్టీసీచార్జీలు, పన్నులు, పెట్రోల్, నిత్యావసర ధరల బాదుడుతో ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. అందరూ ఆదరించి ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువులతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి, మిల్ శ్రీనివాసులు, మల్లెపల్లె సర్పంచ్ భర్త నారాయణ యాదవ్, రమణాయాదవ్, దుగ్గిరెడ్డి రమణారెడ్డి, వీరయ్య, పూజశివయాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రమేష్, చెవుల వెంకటేశ్వర్లు, రామసుబ్బారెడ్డి, నాగయ్యయాదవ్, నరసింహులు గౌడ్, సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోండి



విశాలాంధ్ర-పోరుమామిళ్ల : గ్రంథాలయాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంత జిల్లా ఉపవైద్య శాఖ అధికారి డాక్టర్ మార్కారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పోరుమామిళ్లలో గ్రంథాలయాధికారి ఆఫ్రిది ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ మార్కారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వినయ విధేయతలు పెద్దలపట్ల గౌరవం అలవర్చుకోవాలన్నారు. వేసవి సెలవులలో గ్రంథాలయానికి వచ్చి అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి విజ్ఞానవంతులు కావాలన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసింవల్లి మాట్లాడుతూ ఆదివారం డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ పాఠకులు ఖదీర్ భాష, ఖాజావలి తెలుగు అధ్యాపకులు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు



విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో శాసనసభ స్థానాలు గెలుచుకున్నందున కాంగ్రెస్ పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ పీఎమ్‌డి నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వీట్లు తినిపించుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా నజీర్‌అహ్మద్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పాదయాత్ర సంధర్భంగా, ఆయన ఇచ్చిన వాగ్దానాల మేరకు పేదప్రజలు, వృద్ధులకు, స్త్రీలకు, నిరుద్యోగులకు ప్రతి పేదవానికి ఇచ్చిన వాగ్దానాల వలన, అదేవిధంగా ముస్లింల రిజర్వేషన్లు తీసివేశారన్న ఉద్దేశంతో కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. ఇదేవిధంగా 2024 ఎన్నికల్లో కూడ కాంగ్రెస్ పార్టీ ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, పట్టణ అధ్యక్షులు జీలానిబాషా, ఇస్మాయల్, రసూల్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ఎమ్‌డీ ఫిరోజ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బేకరీ షాప్ దగ్ధం

30 లక్షల ఆస్తి నష్టం

పరామర్శించిన ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్

విశాలాంధ్ర -చెన్నూరు: చెన్నూరు కొత్త రోడ్డు వద్ద గల ముద్దల సుబ్బయ్య స్వీట్ స్టాల్, బేకరీ, క్యాటరింగ్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో 30 లక్షల మేర ఆస్తి నష్టం వాటిలినట్టు స్వీట్ షాప్ ఓనర్ ముద్దుల సుబ్బయ్య తెలిపారు. శుక్రవారం రాత్రి విద్యుత్ షాక్ సర్క్యూతో మంటలు వ్యాపించి రాత్రి సుమారు 12: గం నుండి 1:00 మధ్య మంటలు వ్యాపించి షాపు మొత్తం దగ్ధం అయినట్టే తెలిపారు కడప నుండి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పేసిందని తెలిపారు. అనంతరం షాపు యజమాని లడ్డు బాబుకు ధైర్యం చెప్పి, ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. షార్ట్ సర్క్యూట్ వల్ల దాదాపు 30 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్టు తెలిపారు.గతంలో ఒక వివాహం సందర్భంగా జరిగిన యాక్సిడెంట్ లో సర్వం కోల్పోయిన లడ్డు బాబు ఫ్యామిలీ, మళ్లీ షార్ట్ సర్క్యూట్ తో కోలుకోలేని విధంగా ఇబ్బందులు పడుతున్న లడ్డు బాబు.షార్ట్ సర్క్యూట్ తో స్వీట్ స్టాల్, బేకరీ, క్యాటరింగ్ పూర్తిగా దగ్ధం కావడంతో అతని కుటుంబం ఆర్థికంగా బాగా దెబ్బతిందని ప్రభుత్వం చేయూతనందించి ఆదుకోవాలని కోరారు.

సమాజసేవలో బాధ్యతగా మెలగాలి

విశాలాంధ్ర-పులివెందుల: సమాజ సేవలో ఆర్ఎంపి వైద్యులు బాధ్యతగా మెలగాలని ఆంధ్రప్రదేశ్ ఆర్ఎంపి వైద్యుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పాపన్నరాయల్ అన్నారు. ఆర్ఎంపి వైద్యుల సేవలకు గుర్తింపు ఢిల్లీ మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు వారు రాష్ట్ర స్థాయి ఆర్ఎంపి వైద్యులను ఆహ్వానించి అక్కడ వారికి అవార్డులు అందజేశారు. ఈ క్రమంలో పాపన్నరాయల్‌కు కూడా ఉత్తమ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అవార్డు లభించిడంతో సేవలపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ప్రజారాగ్యంపై ఆర్ఎంపి వైద్యులకు ఎంతో అనుభవం ఉందన్నారు. ఇటువంటి వైద్యులు గుర్తించి అవార్డులు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైద్యులు సిపియాదవ్, కొండిశెట్టి సురేష్‌బాబు, మోజ్‌బాటియా తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై బ్యానర్ విడుదలచేసిన ఏవి రమణ

విశాలాంధ్ర - మైదుకూరు : రైతు సేవా సమితి వైఎస్ఆర్ కడప జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమీ కాలేజీలో చర్చా వేదిక జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు ఏవి రమణ మాట్లాడుతూ పత్రికలకు సమావేశపు అంశాలను తెలియజేశారు. అంశాలు. 1. రాయలసీమ రైతన్న పరిస్థితి రాజకీయ పార్టీల తీరు గురించి వివరించారు. 2. రెవిన్యూ అధికారుల వేధింపులు. పై చర్చా వేదికను జయప్రదం చేయాలని శనివారం మైదుకూరు అంబేద్కర్ సర్కిల్ నందు చర్చా వేదిక అంశాల పై బ్యానర్ను విడుదల చేశారు. ఈ సమావేశమునకు రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి ప్రముఖ న్యాయవాది. బొగ్గుల గుర్రప్ప నాయుడు రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్. శివారెడ్డి హాజరవుతున్నారు. రాజకీయ పార్టీల కతీతంగా జరుగుతున్న ఈ సమావేశంలో పార్టీలకతీతంగా రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి నియోజకవర్గ అధ్యక్షుడు .మాడిశెట్టి సహదేవుడు, రైతు సేవా సమితి నాయకులు. కే రామ్మోహన్. నర్రా వెంకటసుబ్బయ్య, డి రాజా, బాబురావు, గోపాల్ తో పాటు ప్రజాపక్షం నాయకులు పాల్గొన్నారు.

కడపలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో "షో ద వే "ప్రారంభం

విశాలాంధ్ర-కడప క్రైం : దేశంలోనే అతిపెద్ద బంగారు వజ్రాభరణాల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అత్యంత ప్రజాదరణ పొందిన తమ బ్రైడ్స్ ఆఫ్ ఇండియా ప్రచారంలోని 10వ ఎడిషన్ ను శనివారం విడుదల చేసింది. మలబార్ గోల్డ్ మహిళా ఖాతాదారులు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ తమ సందేశాన్ని వినిపించారు. ఈ తాజా ఎడిషన్ లో మా బ్రైట్ ఆఫ్ ఇండియా క్యాంపెయిన్ ఆధునిక వధువులలో ఒక ట్రెండ్ సెట్టర్ గా ఉద్భవించిందన్నారు .బ్రైడ్ ఆఫ్ ఇండియా 2023 థీం సాంగ్ షో ది వే విడుదల చేయడం మాకెంతో ఆనందంగా ఉందన్నారు.మా బ్రైడల్ జ్యువెలరీ ప్రచారానికి అన్ని కోణాల్లో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ ప్రచార చిత్రంలో తమ బ్రాండ్ అంబాసిడర్‌లు అలియా భట్, అనిల్ కపూర్‌లు మంత్రముగ్ధులను చేసే మలబార్ గోల్డ్ డైమండ్స్ ఆభరణాల ప్రపంచం లోకి తీసుకెళ్తారన్నారు. ఈ ప్రత్యేక థీమ్ సాంగును ప్రముఖ స్క్రిప్ట్ రైటర్, గీత రచయిత జూహీ చతుర్వేది రాయగా, నిష్ణాతుడైన సంగీత దర్శకుడు కింగ్ షక్ చక్రవర్తి స్వరపరిచారన్నారు.ఈ పాట మ్యూజిక్ వీడియోను బాలీవుడ్ దర్శకుడు కూకీ గులాటీ చిత్రీకరించారని, క్రియేటివ్ ఏజెన్సీ రీడి ఫ్యూజన్ ఈ ప్రచార చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. అనంతరం కడప మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ స్టోర్ మేనేజర్ లిసన్ సత్య మాట్లాడుతూ దేశంలోని పలు ప్రాంతాల ఆధునిక తరానికి చెందిన వధువుల అందాన్ని మరింత పెంచేలా ఈ ఆభరణాలు ఉన్నాయన్నారు. నాణ్యతకు మలబార్ గోల్డ్ పెట్టింది పేరు అన్నారు. వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్ పథకం కింద దేశవ్యాప్తంగా ఒకే ధరలలో బంగారు ఆభరణాలు అందిస్తున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల వివాహ సంబంధించిన బ్రైడల్ జ్యువెలరీ కలెక్షన్ల అద్భుతమైన శ్రేణిని మలబార్ ఆవిష్కరించిందన్నారు. నేటి ఆధునిక యుగంలో స్త్రీలలో కనిపించే ఆత్మవిశ్వాసం, శ్రద్ధ ఉత్సాహాలను ప్రతిబింబిస్తూ, నవ వధువులను చూపించిన విధానం ప్రతి ఒక్కరూ అన్వయించుకునేలా ఉంటుందని చెప్పారు. నమ్మకం, పారదర్శకత , నాణ్యతకు ప్రసిద్ధి చెందిన బ్రాండ్ మలబార్ గోల్డ్ అండ్ డైమం ఖాతాదారులు ఆసక్తిగా జ్యువలరీ ప్రదర్శనలో యువతులు ధరించిన బ్రైడల్ బంగారు ఆభరణాలను తిలకించి పులకించి పోయారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ మార్కెటింగ్ మేనేజర్ ఇషాక్ బాషా, అధిక సంఖ్యలో ఖాతాదారులు, మలబార్ గోల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పరిరక్షించాలి
మే 15న కడప కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఆందోళన జయప్రదం చేయండి
ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె మద్దిలేటి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షించాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలో భాగంగా మే 15న కడప కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఆందోళనను జయప్రదం చేయాలని కడప నగరంలోని చిలకలబావి దగ్గర ఉన్న హెూచి మెన్ భవన్ ఏఐటీయూసీ ఆఫీస్‌లో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమ బోర్డు నందు రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులు నమోదు చేయించుకుని సంక్షేమ కార్డులు ద్వారా లబ్ధి పొంది సంక్షేమ ఫలాలు అనుభవిస్తూ ఉన్నారు. పెండింగులో ఉన్న క్లైయిములకు సంబంధించిన నిధులను వెంటనే మంజూరు చేయాలని మా సంక్షేమం కోసం మా వద్ద నుండి సభ్యత్వ రూపంలోనూ మరియు యజమాని నుండి సెస్ రూపంలోనూ వసూలు చేయబడిన కోట్ల రూపాయలను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు పెట్టాలని ఉన్నత న్యాయస్థానాల ఆదేశాలు అమలు చేయాలని ఆ నిధులను ఇతర ప్రభుత్వ అవసరాలకు వాడుకో రాదని భవన నిర్మాణ రంగ కార్మికులపై ప్రభుత్వము నిర్లక్ష్యం కారణంగా రెక్కాడితే కానీ డొక్కాడని కార్మికులు ఆర్థిక అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటూ వీధుల పాలయ్యాయి. నూతనంగా సంక్షేమ కార్డుల కొరకు అప్లై చేసుకున్న కార్మికులకు వెంటనే సంక్షేమ కార్డులు మంజూరుచేయాలని సంక్షేమ బోర్డును కాపాడి కార్మికులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 15 తేదిన సోమవారం కడప జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మికులు తరలి రావాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగన్న,నగర నాయకుడు రామాంజనేయులు పాల్గొన్నారు.

డిఎస్పీని కలిసిన ఏపీ ఫుడ్స్ అండ్ రెస్టారెంట్స్ జిల్లా అధ్యక్షులు రషీద్ ఖాన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ మహమ్మద్ షరీఫ్‌ని ఏపీ ఫుడ్స్ అండ్ రెస్టారెంట్స్ జిల్లా అధ్యక్షులు రషీద్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన డిఎస్పితో కడప జిల్లాలో రెస్టారెంట్స్ యాజమాన్యం వారు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. రెస్టారెంట్స్ రాత్రిపూట నిర్వహించు సమయాన్ని పెంచాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డిఎస్పి సానుకూలంగా స్పందించినట్లు మీడియా సోదరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే చిన్నపరెడ్డి, నవీన్, సంతోష్, షంషీర్, కిరణ్ కుమార్, పల్లె కృష్ణారెడ్డి, జైనుల్, మస్తాన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రెగ్యులర్ ప్రాతిపదికన జె.ఎల్ ప్రమోషన్స్ ఇవ్వాలి: ఎస్‌టీఎఫ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ ప్లస్ లో లేదా మరేదైనా ఉద్యోగాల పదోన్నతిలో రెగ్యులర్ ప్రాతిపదికన పదోన్నతులు ఇవ్వాలని ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రామాంజనేయులు డిమాండ్ చేశారు. కడప ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎస్టిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 11వ పిఆర్సి గడవు ముగిస్తున్నందున జులై నుండి 12వ పిఆర్సి అమలు కావలసి ఉన్నందువలన వెంటనే పిఆర్సి కమిటీ వేయాలని అన్నారు. సరెండర్ లీవ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2500 రూపాయలు ప్రత్యేక భృతితో పని సర్దుబాటు ద్వారా స్కూల్ అసిస్టెంట్‌గా పని చేసినప్పటికీ, వారికి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా చెల్లించుకోవడం సరికాదన్నారు. సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ అమలు చేయకుండా చర్చల పేరుతో కాలయాపన చేయడం తగదన్నారు. 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు తక్షణమే ఓపిఎస్ అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వము పాఠశాలలు ప్రారంభం అయ్యే లోపల పుస్తకాలు, బ్యాగులు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రామచంద్ర, జిల్లా నాయకులు సాగర్, డాక్టర్ వెంకటసుబ్బయ్య, రవిశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాహుల్ సునామీ మొదలైంది:కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతంరెడ్డి అన్నారు. కర్ణాటకలో జరిగిన ఎలక్షన్‌లో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ రావడంతో శనివారం కాంగ్రెస్ శ్రేణులు అంతా కలిపి కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్లో బాణాసంచా కాల్చి స్వీట్స్‌తో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ సునామీలో మోడీ మానియా కొట్టుకుపోయిందన్నారు. ఒక కర్ణాటకలోనే కాదు ఇక దేశంలో జరగబోయే ఎలక్షన్లలో ప్రతి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ విజయకేతనం ఎగరవేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఇంత స్పష్టమైన మెజారిటీ ఇచ్చి అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ నాయకులకు శ్రేణులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. 2024 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ నాయకత్వన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టిఏ చైర్మన్ లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జార్జ్ లూయా, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు కుళ్లాయప్ప, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు, రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, నగర అధ్యక్షుడు చెప్పలి శ్రీహరి, నగర మహిళా అధ్యక్షురాలు లావణ్య, కారుణ్య కుమార్, కొవ్వూరు శ్రీనివాసులు, అవినాష్, అనిల్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మత విద్వేషంపై మత సామరస్యం గెలుపు

కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 136 అసెంబ్లీ స్థానాల్లో భారీ విజయం దక్కించుకోవడం కాంగ్రెస్ పార్టీ రథసారథి రాహుల్ గాంధీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం తెలియజేస్తుందని ఉమ్మడి కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ స్పష్టం చేశారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడం సందర్భంగా శనివారం కడప నగరంలో వివిధ ప్రాంతాల్లో ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు.

18 నుండి 22 వరకు బీసీలపై ప్రభుత్వం చేస్తున్న ద్రోహంపై పోరుబాట



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు సుబ్బారాయుడు యాదవ్ మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 18 నుండి 22 వరకు బిసిలకు ప్రభుత్వం చేస్తున్న ద్రోహం పై పోరుబాట నిర్వహిస్తున్నామన్నారు. వైసిపి నాలుగున్నర సంవత్సరాల పాలనలో అత్యంత తీవ్రంగా నష్టపోయి దగాకు గురైంది బిసిలే. టిడిపి తెచ్చిన బిసి సబ్ ప్లాన్ ను నిర్వీర్యం చేసి 75 వేల కోట్ల బిసి నిధులను దారి మళ్లించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. టిడిపి కల్పించిన స్థానిక సంస్థల రిజర్వేషన్ లను 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించి బిసిలకు ద్రోహం చేసిన వైసిపి ప్రభుత్వం. నాలుగున్నర సంవత్సరాలనుండి బిసి కార్పొరేషన్ ల ద్వారా ఒక్క ఋణం మంజూరు చేయకుండా బిసిల కడుపు కొట్టింది. నామినేటెడ్ పదవుల్లోను బిసిలకు తీరని అన్యాయం. ఆర్థిక, సామజిక, రాజకియంగా బిసిలు రానించాలని వారికి విదేశీ విద్య అందించిన చంద్రబాబు అని గుర్తుచేశారు. విదేశీ విద్య ను లేకుండా బిసి వెన్నుపోటు పొడిచిన ముఖ్యమంత్రి జగన్ అని ఆరోపించారు. బిసిలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. అన్ని రంగాల్లో బిసిలకు అన్యాయం చేసిన జగన్ ను గద్దె దింపి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో యాదవ సాధికార కమిటీ సభ్యులు నూకనబోయిన నరసింహాయాదవ్, సభ్యులు శ్రీను యాదవ్, పార్వతి యాదవ్, కిరణ్, నరసింహులు యాదవ్, భాస్కర్ యాదవ్‌లు పాల్గొన్నారు.

గంజాయి కేసులో వ్యక్తి అరెస్ట్:సిఐ



విశాలాంధ్ర-సిద్దవటం : గత ఏడాది అక్టోబర్ నెలలో పట్టుబడిన గంజాయి కేసులో తప్పించుకున్న వ్యక్తిని శనివారం అరెస్ట్ చేసినట్లు ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలిలా వున్నాయి. గత ఏడాది అక్టోబర్ నెలలో 12 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో కొందరిని అరెస్ట్ చేయగా కేరళ రాష్ట్రం త్రిశుల్ జిల్లా పాడురు మండలానికి చెందిన క్రిష్ణణ్ పరారయ్యాడన్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కడప డిఎస్పీ ఎండి షరీఫ్ పర్యవేక్షణలో సిద్దవటం ఎస్సై తులసి నాగ ప్రసాద్, సిబ్బందితో కలిసి వెళ్ళి కేరళ రాష్ట్రంలో వున్న క్రిష్ణణ్ ను అరెస్ట్ చేసి సిద్దవటం కోర్టులో హాజరు పరచగా జడ్జి రిమాండుకు ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

లౌకిక వాదానికి పట్టం కట్టిన కర్ణాటక ప్రజల తీర్పు అభినందనీయం
రాష్ట్రంలో టిడిపి, జనసేన ఆలోచించుకోవాలి - సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కర్ణాటక రాష్ట్రంలో కులం పేరుతో మతం పేరుతో దేవుని పేరుతో దేశభక్తి పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టి తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూసిన బిజెపికి తగిన బుద్ధి చెప్పి లౌకిక వాదాన్ని గెలిపించిన రాష్ట్ర ప్రజల ఆలోచన అభినందనీయమని ఇప్పటికైనా రాష్ట్రంలో టిడిపి, జనసేన ఆలోచించి మతోన్మాద బిజెపిని అంటకాగుతున్న వైసీపీని గద్దె దించేందుకు సమైక్యంగా ముందుకు రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఒక ప్రకటనలో కోరారు. బిజెపి ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలిచ్చి, ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ, వ్యతిరేకించే వారిపై స్వతంత్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ లబ్ధికి వాడుకుంటూ, కుల మత ప్రాంత రాజకీయాలకు తెర లేపుతూ ప్రజలను ప్రజా సమస్యలను పక్కకు నెట్టి ప్రజల మధ్య వైశాల్యాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందన్నారు. విజ్ఞులైన కర్ణాటక ప్రజలు బిజెపికి తగిన శాస్తి చెప్పి, దేశ ప్రజలను ఆలోచింపజేశారన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో టిడిపి, జనసేన బిజెపి మత్తు నుండి బయటికి రావాలని దేశ సమైక్యత సమగ్రత కోసం బిజెపి వైసిపి ప్రభుత్వాలను గద్దె దించేందుకు ముందుకు రావాలన్నారు.

ఉన్నత చదువులకు అండగా ఉంటాం
పది ఫలితాల్లో వికాస్ స్కూల్ విద్యార్థిని, స్టేట్ సెకండ్ ర్యాంకర్ లక్ష్మీ చేతనను సన్మానించిన చంద్రబాబు నాయుడు

(కేడీపీ ఫోటో 9)

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎస్ఎస్‌సి-2023 ఫలితాల్లో 596 మార్కులు సాధించిన వికాస్ స్కూల్ విద్యార్థిని బి.లక్ష్మీచేతన, వికాస్ స్కూల్ కరెస్పాండెంట్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా ఉండవల్లిలోని వారి నివాసంలో కలవడం జరిగినది. ఈ సందర్భంగా తమ స్కూల్ విద్యార్థిని మీ లక్ష్మీ చేతన 596 మార్కులు సాధించి స్టేట్ రెండవ ర్యాంకర్‌గా నిలిచిందని తెలియజేయగా మాజీ ముఖ్యమంత్రి లక్ష్మీ చేతన వారి తల్లిదండ్రులతో ముచ్చటించడం జరిగినది. చెన్నై ఐఐటీలో ఇంజనీరింగ్ చదివి సివిల్స్ లో ర్యాంకు సాధించి కలెక్టర్ కావాలని కోరిక అని తెలియజేయగా ఉన్నత చదువులు చదవడానికి తాను తెలుగుదేశం పార్టీఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు, స్కూల్ కరస్పాండెంట్ వికాస్ హరికృష్ణ ను అభినందిస్తూ లక్ష్మీ చేతనను సన్మానించడం జరిగినది. పేద కుటుంబంలో పుట్టినప్పటికీ చదువులపై మక్కువ ఏ స్థాయిలో ఉందో ఈ మార్కులు చూస్తేనే అర్థమవుతోందని మరిన్ని విజయాలు సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు.

విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలి
రాష్ట్రపతి అవార్డు గ్రహీత రాజకిషోర్‌బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దూదేకులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాల్సిన తరుణం ఆసన్నమైందని రాష్ట్రపతి అవార్డు గ్రహీత, రాజకిషోర్ బాబు పేర్కొన్నారు. శనివారం ఆయన పట్టణంలోని ఎర్రముక్కపల్లిలోని దూదేకుల భవన్లో 159/83 నూర్ బాస్ సంఘం ప్రతినిధులు నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన సమాజాలే పురోగామిక సమాజాలుగా ఆవిర్భవించాయన్నారు. ప్రపంచంలో ఇటువంటి దృష్టాంతాలు కోకొల్లలుగా ఉన్నాయని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో దూదేకులు తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఇందుకు అనుగుణంగా నూర్బాష్ దూదేకుల సంఘం తరుపున ఉమ్మడి కడప జిల్లాలో పదవ తరగతిలో 550 మార్కులకుపైగా సాధించిన ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు నగదు పారితోషికం, సంఘం తరుపున గుర్తింపు పత్రాలను అందించనున్నామని తెలిపారు. ఈమేరకు త్వరలో విధి విధానాలను ప్రకటిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవి అత్యవిధానాలను ప్రకటిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవి అత్యధిక మార్కులు సాధించిన పేద విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఇటువంటి అర్హతలు కలిగిన విద్యార్థులు 9989141475, 9440245717, 984969 4733 నెంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో నూర్ బాష్ దూదేకుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఆయిల్ మిల్ ఓబులేస్, ఖాదర్ బాషా, ఉపాధ్యాయులు సుభాన్, సిద్దయ్య, సంఘం నాయకులు నజీర్ పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-కాశినాయన : పోరుమామిళ్ల పట్టణానికి చెందిన ఫణి ప్రసాద్ సతీమణి సుబ్బలక్ష్మ మ్మ జ్ఞాపకార్థం కొరకై శనివారం ఓబులాపురం సమీపాన ఏటి ఒడ్డున ఉన్న స్వామి వివేకానంద అనాధ ఆశ్రమంలో అక్కడ ఉన్న వృద్ధులకు అనాథలకు భోజనం ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వారికి పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. సందర్భంగా ఫణి ప్రసాద్ మాట్లాడుతూ మా సతీమణి చనిపోయి రెండు సంవత్సరాలు అయినది. కనుక ఆమె జ్ఞాపకార్థం కొరకై ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈనెల రెండవ తారీకున కూడా మృతురాలి కుమార్తె బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె చెల్లెలు కుమారుడు రవికుమార్ ఆశ్రమం చైర్మన్ తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ పాలనే: పొట్టి పాటి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - చెన్నూరు : దేశంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ పాలనె. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం తథ్యమని కమలాపురం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొట్టి పాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం చెన్నూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ పక్క రాష్ట్రమైన కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు మోడీ పాలనలో విసుకు చెందారని దేశంలో కాంగ్రెస్ విజయఢంకా మోగించడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. ప్రధానమంత్రి రాహుల్ గాంధీకి వషమవుతుందని, రాహుల్ గాంధీ పాలనలో దేశం సుభిక్షంగా అందరికీ న్యాయం జరిగేలాగా పరిపాలన సాగుతుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో ఆరు సూత్రాలు అమలు అవుతాయని రైతులకు ప్రతి గృహానికి న్యాయం జరుగుతుందన్నారు.

లక్ష్మీ మాధవ ఆంజనేయస్వామికి ఆభరణాల బహుకరణ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పాత ఊరిలో వెలసిన లక్ష్మీ మాధవాంజనేయ స్వామికి మైదుకూరుకు చెందిన సోద్దల పెద్ద గురప్ప ఐదు లక్షల రూపాయల వెండి ఆభరణాలు బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు మాట్లాడుతూ సోద్దల గుర్రప్ప వెండి వస్తువులు విరాళంగా ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బారాయుడుఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీధర్ ఆలయ డైరెక్టర్ ఎలిశెట్టి ప్రసాద్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

హస్తానికే జైకొట్టిన కర్నాటక ఓటర్లు: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల రూరల్: కాంగ్రెస్‌పార్టీ గుర్తు హస్తానికే కర్నాటక ఓటర్లు జైకొట్టారని కాంగ్రెస్‌పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీజేపీని కర్నాటక ప్రజలు చావుదెబ్బతీశారన్నారు. మతోన్మాదశక్తులను ప్రోత్సహిస్తున్న బీజేపీ అభ్యర్థులను ఆ రాష్ట్ర ప్రజలు మట్టికరిపించారన్నారు. మతం ముసుగులో అరాచకాలకు పాల్పడుతున్న ఆ రాష్ట్ర అధికారపార్టీ నాయకులకు అసెంబ్లీ ఎన్నికల్లో బాగా బుద్ధిచెప్పారన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఎల్లవేళలా నిస్వార్థంతో సేవలందిస్తున్న విషయాలను కర్నాటక ప్రజలు రుజువుచేశారన్నారు. అలాగే తమ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో పాదయాత్ర కూడా కాంగ్రెస్‌పార్టీకి బాగా కలిసొచిందన్నారు. అభివృద్ధి అనేది కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. విభజన అంశాలపై పూర్తిస్థాయిలో నెరవేరుస్తానని ఇటీవల కాలంలో ఏపీలో పాదయాత్ర సందర్భంగా రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ తప్పక నెరవేరుతుందని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. మొత్తంమీద కర్నాకట ఎన్నికల ఫలితాలు మతోన్మాద శక్తులకు చెంపపెట్టు అని వ్యాఖ్యానించారు.

చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది. ప్రతి శనివారం పేదలకు అన్నదానం చేస్తున్న చల్లా రాజగోపాల్‌ను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రరాజు, రవి, రమణ, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

మాతృశ్రీ ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం
ప్రముఖ ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రమోద

విశాలాంధ్ర-కడప క్రైం : నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న మాతృశ్రీ ఐ.వి.ఎఫ్ క్లినిక్‌లో ప్రతి మంగళవారం ఉచిత సంతాన సాఫల్య సలహా చికిత్సా శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ఇన్ ఫెర్టిలిటి స్పెషలిస్ట్ డాక్టర్ వై. ప్రమోద తెలిపారు. శనివారం స్థానిక సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు సంతానం లేమి సమస్యతో బాధపడే దంపతులకు ఈ శిబిరం ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరానికి భార్యాభర్తలు ఇద్దరు కలిసి రావాలన్నారు. ఉచిత డాక్టర్ కన్సల్టేషన్‌తో పాటు మహిళలకు స్కానింగ్, పురుషులకు సెమెన్ అనాలసిస్ ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి కడప జిల్లా నుంచే కాకుండా రాయలసీమ జిల్లాల నుంచి సంతానం లేని దంపతులు వస్తున్నారన్నారు. అనుభవజ్ఞులైన ఎంబ్రియాలజిస్టులు, ఆండ్రాలజిస్టులు, వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటారన్నారు. అత్యాధునిక వసతి సౌకర్యాలు, ల్యాబ్, వైద్య పరికరాలన్నీ అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని సంతానం లేక బాధపడుతున్న దంపతులు సద్వినియోగం చేసుకోవాలని, అపాయింట్మెంట్ కొరకు 7995629110 అనే నెంబర్ సంప్రదించాలని కోరారు.

సంక్షేమం పేరుతో దోపిడి చేస్తున్న అధికారపక్షం
టీడీపీ ఇంచార్జ్ దేవగుడి భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర-కొండాపురం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అభివృద్ధిని గాలికి వదిలేసి సంక్షేమం అని గొప్పలు చెప్పుకుంటూ దోపిడి కొనసాగిస్తున్నారని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దేవగుడి భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో కొండాపురంలో పర్యటించారు. ఆయనను నాయకులు శాలువా కప్పి, పూలమాలలు వేసి, బాణాసంచా పేల్చి ఘనస్వాగతం పలికారు.మొదటగా పాత కొండపురంలో ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, ధరల పెరుగుదలను వివరించారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి కక్షపూరిత రాజకీయం చేస్తున్నారని, అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మర్చారని తెలిపారు. ముఖ్యంగా గండికోట ప్రాజెక్టు ముంపు సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చేతులెత్తేసిందని పునరావాసా కాలనీలలో రోడ్లు, కాలువలు ఎక్కడికక్కడ ఆగిపోయాయని నీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. 2014సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వాసితులకు ఎలాంటి హామీ ఇవ్వనప్పటికి రూ.1లక్ష 86వేలు ఉన్న ప్యాకేజీని నిర్వాసితుల కష్టాలను గుర్తించి రూ.6.25లక్షలు ఇచ్చామని అప్పటివరకు అమ్మాయిలకు లేని ప్యాకేజీని కొత్త జీఓ తెచ్చి వారికి కూడ వర్తింపచేశామన్నారు. కాలనీలలో మెరుగైన వసతులు కల్పించామని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నిర్వాసితులకు అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, నియోజికవర్గం మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడి, మండల మహిళా అధ్యక్షురాలు చామల పద్మజ, కొండాపురం క్లస్టర్ ఇంచార్జ్ గోరుశెట్టి బాబు, చామల విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, బాబుల్ రెడ్డి, శంకర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, రమణారెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, గిరీష్, రామకృష్ణ, శేఖర్‌రెడ్డితో పాటు పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

104 సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - వల్లూరు : ప్రతి గ్రామానికి తిరుగుతూ 104 ప్రజలకు సేవలు అందించడం చాలా అభినందనీయంగా ఉందని కడప జిల్లా వైద్యశాఖ అధికారి ఖాదర్ వల్లి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని చిన్న లేబాక గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ 104 కార్యక్రమమును జిల్లా వైద్యాధికారి ఖాదరవల్లి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులను, బాలింతలను రక్తహీనత పై గ్రామంలో చర్చించారు. గ్రామంలో మంచాన ఉన్న రోగులను గురించి వారి సేవలను అడిగి తెలుసుకున్నారు. క్షయ వ్యాధి కుష్టు వ్యాధిగ్రస్తులపై సర్వే గురించి ఆరా తీశారు. అనంతరం కుమారుని పల్లెలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సందర్శించి తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఫణింద్ర, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

శ్రీ వజ్రాల సుంకలమ్మ దేవత తిరణాల

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక చెరుకట్ట వద్ద వెలిసిన శ్రీ వజ్రాల సుంకలమ్మ దేవత తిరణాల నేటి నుంచి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో పూజ పునస్కారాలు అమ్మవారిని ప్రత్యేక అలంకరణ లో భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. తిరుణాల సందర్భంగా శనివారం స్థానిక ఎమ్మెల్యే పి.రవి రెడ్డి చేతుల మీదుగా 6 పళ్ళ విభాగం ఎద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలకు మొదటి బహుమతి రూ.50000 రెండో బహుమతి రూ.40000 మూడో బహుమతి రూ. 30000 నాలుగో బహుమతి రూ. 20,000 ఐదో బహుమతి రూ.10000 ఆరువ బహుమతి రూ 5000 ఎడ్ల యజమానులకు అందిస్తారు. అంతకుముందే ఆలయ అర్చకులు కమిటీ నిర్వాహకులు చవ్వారెడ్డి రామసుబ్బారెడ్డి. సియస్ నారాయణ రెడ్డి. చవ్వారెడ్డి గంగాధర్ రెడ్డి. రహమతుల్లా. ఎమ్మెల్యే పి.రవిరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు నిర్వాహకులు సాంప్రదాయ బద్దంగా ఎమ్మెల్యే రవి రెడ్డికి శాలవాలతో పూలదండలతో ఘనంగా సత్కరించారు.14వ తేదీన ఆదివారం సీనియర్ విభాగం ఎడ్ల బండలాగుడు పోటీలు మొదటి బహుమతులు రూ.1.50.000 రెండో బహుమతి రూ1.00.000 మూడో బహుమతి రూ.75000 నాలుగో బహుమతి రూ.50000 ఐదో బహుమతి 25000 ఆరో బహుమతి రూ. 15000 ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ రాజుపాలెం ఎంవి సుబ్బారెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి నగర్ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాస్ రెడ్డి మహమ్మద్ సాదిక్ (నారద బ్రదర్స్) రాష్ట్ర ఆర్టికల్చర్ సభ్యుడు ప్రసాద్ రెడ్డి నగర కోఆపరేటివ్ సభ్యుడు ఫైజుల్ ఇర్ఫాన్ భాష, ఆర్‌విన్ఆర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు ప్రధాన ఆయుధం కరాటే

విశాలాంధ్ర -పులివెందుల రూరల్: ఆత్మరక్షణకు ప్రధాన ఆయుధం కరాటేనని ట్రాఫిక్ ఎస్ఐ హాజీవలి అన్నారు. శనివారం స్థానిక ఉర్దూ పాఠశాలలో నిర్వహించిన బెల్ట్ టెస్ట్ పోటీలలో యువ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు బెల్ట్ టెస్ట్ లలో ప్రతిభ కనబరిచారు. కరాటేలో వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథులుగా హాజరైన పులివెందుల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ హాజీ వల్లి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతుల మీదగా విద్యార్థులకు బెల్ట్‌లు ప్రదానం చేసి అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఆత్మ రక్షణ విద్యార్థులకు, బాలికలు, మహిళలకి ఎంతో అవసరమని, కరాటే ఆత్మ రక్షణ కోసం ఒక ఆయుధం లాంటిది అని, ఏవైనా ప్రమాదాలు సంభవించే సమయాలను పసిగట్టి ప్రమాదాల బారినుండి రక్షించుకునేందుకు ఇంకా మంచి ప్రతిభ కనపరిచి అత్యున్నత స్థాయికి చేరాలని కోరారు. కార్యక్రమంలో యువ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ దినేష్,గంగాధర్. మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి ఇరువురు విద్యార్థుల మృతి

విశాలాంధ్ర-పులివెందుల / లింగాల: ఈతకు వెళ్లి ఇరువురు విద్యార్థులు మృతి చెందిన సంఘటన వైఎస్సార్ జిల్లా లింగాల మండలం పార్నపల్లె గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని పార్నపల్లెకు చెందిన గంగాదేవి, రవీంద్రబాబుల కుమారుడు చరణ్‌కుమార్ (13) అలాగే అంజనమ్మ పేతురు కుమారుడు కుశ్వంత్ (8) ఇద్దరు విద్యార్థులు కలిసి అనంతపురం జిల్లా యల్లనూరు మండలం సింగవరం గ్రామంలో బంధువుల గృహ ప్రవేశం నిమిత్తం వెళ్లారు. ఆ గ్రామానికి సమీపంలో చిత్రావతి కుడికాల్వ వద్దకు వారిద్దరూ ఈతకు వెళ్లారు. ఈత సరిగా రాని కారణంగా వారు మృత్యుకుహరంలోకి జారుకున్నారు. వీరిద్దరు అక్కచెల్లెమ్మల బిడ్డలు కావడంతో వారి కుటుంబాలు, బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు. పులివెందుల ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి అనంతరం వారి పార్థివ శరీరాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అమ్మను మించిన దైవం లేదు
పోస్టర్‌ను విడుదల చేసిన అఫ్జల్‌ఖాన్

విశాలాంధ్ర -కడప కార్పొరేషన్ : అమ్మ సేవకు స్వర్గంలో స్థానం అని వైఎస్ఆర్సిపి కడప నియోజవర్గ సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి, బనగానపల్లె అసెంబ్లీ పరిశీలకులు, అఫ్జల్ ఖాన్ అన్నారు. మదర్స్ డే శుభ సందర్భంగా రాయల్ కరీం సేవా సమితి వారు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోస్టర్స్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదర్స్ డే రోజున ప్రతి ఒక్కరూ తమ తల్లికి పాదాభివందనములు చేయాలని, అమ్మ ఆశీస్సులు ఎంతో గొప్పవని, అలాంటి అమ్మను ప్రతి ఒక్కరు గౌరవించి తీరాలని ఆయన కోరినారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరిముల్లా, ఆరిఫ్ ఖాన్, మొహిద్దిన్ ఖాన్, యువత సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి, బాలిరెడ్డి, శెట్టి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

మోదీని గద్దె దింపుదాం, కార్మిక హక్కులను కాపాడుకుందాం:ఏఐటీయూసీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ ప్రజా, కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడి ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం కార్మిక హక్కులను కాపాడుకుందామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి జె.రాజారెడ్డి కోరారు. శనివారం రాయచోటి పట్టణంలోని ఎన్జీవో హోంలో ఏఐటీయూసీ జిల్లా సమితి సమావేశం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అతిథిగా హాజరైన రాజారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు, కార్మికులకు వ్యతిరేకంగా మోడీ పరిపాలన సాగిస్తున్నారని అన్నారు.పార్లమెంటులో కార్మిక వ్యతిరేక చట్టాలను తయారు చేస్తూ కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. దేశంలో కార్మిక వర్గం పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక శక్తిని నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్కీముల్లో పనిచేస్తున్న స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్మికులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగులుకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందారని ఆరోపించారు.కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఉపాధ్యక్షుడు పి.ఎల్ నరసింహులు, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు,యం ఎస్ రాయుడు,సరోజనమ్మ, సురేష్ కుమార్,సలీం భాష, నరసింహులు, సికిందర్,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి శ్రీనివాసులు,గాలి చంద్ర,బత్తల వెంకటరమణ, పుల్లయ్య, అష్రఫ్, తదితరులు పాల్గొన్నారు.

గ్యారంపల్లి ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన నోడల్ అధికారి

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరు నియోజకవర్గంకెవిపల్లి లోని గ్యారంపల్లి పి.హెచ్.సి ని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ లోకవర్ధన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుతూ పి.హెచ్.సి పరిధిలో ఎన్.సి.డి మరియు సి.డి సర్వే లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. పి.హెచ్.సి పరిధిలోని జనాభా లో సర్వే 90శాతం పూర్తి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఉదయ్ కిరణ్,హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ ,పి.హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఏఎస్పీకి వినతిపత్రం సమర్పణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:నెల్లూరు లో ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజా సమస్యలపై వినతిపత్రం ఇచ్చే ప్రయత్నం చేయగా అనుమతి నిరాకరించి అమానుషంగా ప్రవర్తించిన పోలీస్‌లపై చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా ఏఎస్పీ రాజ్‌కమల్‌కు ఓబీసీ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రేపన శివప్రసాద్ మరియు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి ఆనంద్ గజపతిరాజు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగరాల సురేష్ గారిపై దౌర్జన్యం చేసి వారిని కొట్టి రెండు కాళ్ళ మధ్య తలను ఉంచి క్రిందవేసి త్రొక్కినారని, ఈ సంఘటన చాలా బాధాకరమన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కును కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవర్తిస్తుందన్నారు. బిసి నాయకులుగా గుర్తింపు కలిగిన మొగరాల సురేష్ ఒబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వున్నారని, పోలీస్ ల విధానం చూస్తుంటే సామాన్యుల పట్ల వీరి తీరు దీనిపై ఎలా ఉంటుందో ఆందోళన కలుగుతునదన్నారు. ఇందుకు కారకులైన పోలీస్ లపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి. తక్షణమే సస్పెండ్ చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బిసి లను క్షమాపణ కోరాలని, అక్రమ కేసులు బేషరతుగా ఎత్తివేయాలని ఒబిసి మోర్చా డిమాండ్ చేస్తున్నట్లు వారు వివరించారు.

కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల హర్షం

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ ఆధ్వర్యంలో సంబరాలు

విశాలాంధ్ర-పీలేరు: కర్ణాటక రాష్ట్రంలో 224 అసెంబ్లీ స్థానాలకు కాను అత్యధిక అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పీలేరు పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద బాణాసంచా కాల్చారు,మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం బిజెపి పతనానికి నాంది పలుకుతుందని తెలిపారు.ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రను ప్రజలు స్వాగతించారని తెలిపారు.కేంద్రంలో బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలే బీజేపీ పార్టీని అధికారం కోల్పోయేలా చేస్తుంది అని ఎద్దేవాచేశారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తెలిపారు.కర్ణాటక విజయం మిగిలిన అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుంది అని ఆశాభావం వ్యక్తంచేశారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తథ్యం అని తెలియజేశారు.ఇక్కడ అధికారంలో ఉన్న వైఎస్ఆర్ పార్టీ కి అదేవిధంగా ప్రతిపక్ష పార్టీ టీడీపీకి బీజేపీ తో పోరాడే ధైర్యం లేదు అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. అలాగే విభజన హామీలు నెరవేరాలన్న, రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ కావాలన్నా కేంద్రంలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఆంధ్రప్రదేశ్ కు మంచి జరుగుతుంది అని ఆశ భావం వ్యక్తం చేశారు.కావున ఆంధ్రప్రదేశ్లోని ప్రజలు, యువకులు విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల ప్రజలంతా కూడా కాంగ్రెస్ పార్టీకి రాబోవు ఎన్నికల్లో తమ ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్,రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి సంపత్ కుమార్ అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-రాయచోటి టౌన్:అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థులు, యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక ఉత్తీర్ణత సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుంచి ఎస్ఎండి . అఫ్జల్ 90.25% తో మొదటి ర్యాంకు ఎస్ . ఫర్హీన్, ఎస్. నందిని, ఎస్. అబ్దుల్లా తాజ్ 89%తో రెండవ ర్యాంకు కే. మిస్బా ఖాన్ మరియు ఎం . ఫరీద్ ఖాన్ 88.75%తో మూడవ ర్యాంకు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుండి టీ. మనోజ్ కుమార్ 85.85 శాతంతో మొదటి ర్యాంకు ఎస్. కుష్బూ 81.75 శాతంతో రెండవ ర్యాంకు ఎం. ప్రియాంక 81.5%తో మూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలియజేశారు .ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, ,ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ , కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఎస్. సుబహాన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ అధిపతి డాక్టర్ ఏ. కార్తికేయన్ వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

నేడు అభహస్త ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర -రామాపురం : మండలంలోని సుద్దమల్ల పంచాయతీ ఓబుల్ రెడ్డి గారి పల్లెలో ఆదివారం శ్రీ రామదూత అభహస్త ఆంజనేయస్వామి హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం గణపతి పూజ స్వస్తి వాచనం కల్ప స్థాపన ఆంజనేయ మూలమంత్ర జపం. పంచామృత అభిషేకం. పూజలు. ఆకు పూజలు.కుంకుమార్చన. పూజలు నిర్వహించబడతాయని అన్నారు. 11 గంటలకు మంగళహారతి. తీర్థ ప్రసాద వినియోగము జరుపబడుతాయని తదుపరి వచ్చిన భక్తులకు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. గ్రామ ప్రజల కాకుండా మండలంలోని పలు గ్రామాల ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు.

చీకటి జీవో నెంబర్ 1 రద్దు ప్రజా విజయం:బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు సంక్షేమం పేరుతో చేస్తున్న మోసాలు మోసకారి సంక్షేమ పథకాలు ప్రభుత్వ డొల్లతనం ప్రభుత్వం పై ప్రజల్లో వ్యక్తం అవుతున్న వ్యతిరేకత బయటపడుతున్నాయని అక్కస్సుతో కక్షపూరితంగా ప్రవేశపెట్టిన చీకటి జీవో నెంబర్ వన్ హైకోర్టు భారత రాజ్యాంగానికి ఈ జీవో విరుద్ధమని తేల్చిఈ జీవోను రద్దు చేయడం హర్షించదగ్గ విషయమని ఇది ప్రజా విజయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జీవో నెంబర్ వన్ ను రద్దు చేసిన సందర్భంగా నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి శనివారం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పద్యాల మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అక్రమాలు ను చంద్రబాబు నాయుడు తన రోడ్ షోలో బహిరంగ సభల్లో బయటపెడుతున్నాడనే భయంతో జగన్ రెడ్డి వెన్నులో వనుకు మొదలైంది అన్నారు. ఏదో ఒక విధంగా చంద్రబాబు రోడ్ షోలు బహిరంగ సభలు అడ్డుకోవాలని ఉద్దేశంతో చీకటి జీవో నెంబర్ వన్ తీసుకొచ్చి ప్రతిపక్ష పార్టీలను అనేక ఇబ్బందులకు గురి చేశారని దుయ్యబట్టారు. బ్రిటిష్ వారు ఎప్పుడో 1821లో ప్రవేశపెట్టిన జీవోను మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగంలో సవరించి చట్టాలు తయారు చేస్తే అవి సరిపోవని మళ్లీ మన తిక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చీకటి జీవో నెంబర్ వన్ తెచ్చి రోడ్లు పైన సభలు ర్యాలీలు నిర్వహిస్తే అరెస్టు చేసే విధంగా పోలీస్ శాఖకు ఆదేశాలు జారీ చేసి ప్రతిపక్ష పార్టీలను నాయకులను అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారని ఆయన విమర్శించారు. చట్టం ఎవరికి చుట్టం కాదని తెలిపారు. అలాంటిది అధికార పక్షం రోడ్ షోలో సభలు నిర్వహిస్తే ముద్దు ప్రతిపక్ష పార్టీలు సభలు ర్యాలీలు నిర్వహిస్తే వద్దు ఇది ఎక్కడ న్యాయం అని ఆయన ప్రశ్నించారు.దీనిపై ప్రతిపక్ష పార్టీలు కోర్టును సంప్రదించగా న్యాయస్థానం జీవో నెంబర్ ను బాగా స్టడీ చేసి ఈ జీవో నెంబర్ వన్ భారత రాజ్యాంగానికి విరుద్ధమని తేల్చి ఈరోజు రద్దు చేయడం హర్షించదగ్గ విషయమని చెప్పారు. టిడిపి హయంలో చంద్రబాబు నాయుడు ఇలాంటి జీవోలు తెచ్చి ఉంటే జగన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి షర్మిల ఇలాంటివారందరూ పాదయాత్ర లు ఎలా చేసేవారని ప్రశ్నించారు. మా నాయకుడు చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్య వాధి కాబట్టి పద్ధతిగా అందరి పాదయాత్రలకు అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తిక్క చేష్టాలు సైకో పనులు కక్ష సాధింపు చర్యలు మానుకొని చేతనైతే పరిపాలన చేయాలని లేకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో "ఇదేంఖర్మ" రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నాయకులు

నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలం - ప్రభుత్వ విధానాలపై వ్యతిరేకంగా ఇంటింటికి కరపత్రాలు

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరునియోజకవర్గఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండలం లోని ఇందిరమ్మ కాలనీలో "ఇదేంఖర్మ" మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు, ఇంటిపన్ను, చెత్తపన్ను,ఆర్టీసిచార్జీలు పెంచి ప్రజలపై అదనపు భారం మోపుతూ పేదోడి నడ్డి విరుస్తుందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతుంటే వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే కార్యక్రమం చేపట్టి రైతు మెడకు ఉరితాడుగా మారనుందని వారు విమర్శించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాక యువతకు ఉపాదిలేక నిత్యావసర ధరలు అదుపు చేయలేక రాజధానిలేని రాష్ట్రంగా చేయడం మూడు రాజధానుల పేరుతో ప్రజల మైండ్ డైవోడ్ చేయడం జగన్మోహన్ రెడ్డికి అలవాటుగా మారిందని వారు విమర్శించారు.నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, వైసిపి ప్రభుత్వ నాలుగేళ్ళ అధికారంతో ప్రజలు విసిగి వేసారి పోతున్నారని ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు వినిపిస్తు న్నాయని,ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయం అన్నారు.రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడం,పీలేరు నియోజక వర్గంలో కిషోర్ కుమార్ రెడ్డి విజయం సాదించడం తథ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, పురం రామ్మూర్తి, దళవాయి సురేష్ కుమార్ రెడ్డి,(కంచిసూరి) పసుపులేటి లక్ష్మీకర యల్లెల రెడ్డెప్పరెడ్డి,కొత్తపల్లి శ్రీనాధరెడ్డి,జాఫర్, ఎన్ అమర నాదరెడ్డి, ఎన్ వెంకట రమణారెడ్డి, గంగా ధరరెడ్డి,నల్లారి రియాజ్, వసంతల రాజా,వైస్స్ ఖాదర్, ముబారక్, షౌకత్,నూనెవాండ్ల పల్లి పవన్ కుమార్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, సిద్దారెడ్డి చాకలిరెడ్డెప్ప,¯ ఒడ్డిప్రసాద్,చలపతి,రాజశేఖర్, మురళి, షామియానా జయన్న,కృష్ణయ్య, పురుషోత్తంరెడ్డి, హనీఫ్, అబ్దుల్లా, అమర నాదరెడ్డి, కప్పరం చంద్రయ్య, నాగరాజా,గోవర్ధన్ రెడ్డి, సుభాష్, బందార్లపల్లి బాబురెడ్డి, అబీద్,హేమంత్ రెడ్డి,మహేష్ రెడ్డి,దాము, సోము,కిరణ్,మల్లి, రజనీ,రాజేష్,పుట్టా రాజశేఖర్ రెడ్డి, చిన్న రెడ్డెప్పరెడ్డి, మస్తాన్, రమణ,రెడ్డిముని, సుబ్బయ్య,రహంతుల్లా, అబ్బవరం సురేష్ ఇందిరమ్మ కాలనీ రాజశేఖర్ శ్రీనివాసులు,నివాస్ రెడ్డి,రాజేష్,కిరణ్, లడ్డు,శివ,తేజు, చిరంజీవి, అప్పస్వామి, రమణ,భాస్కర, మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు,అనుబంధ సంఘాలు,నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

జగనన్న రుణం తీర్చుకుందాం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రుణం తీర్చుకుందాం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కోరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కోడూరు టౌన్ లోని 1 వ గ్రామసచివాలయ పరిదిలోని పగడాల పల్లిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి అందించామన్నారు. ఇంటింటికీ వెళ్లి అప్యాయంగా పలకరించి జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో అవగాహన తీసుకొచ్చారు.అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి వైస్ ఎంపిపి రామిరెడ్డి ద్వజారెడ్డి, జడ్పీటిసి రత్నమ్మ, సర్పంచ్ శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, ఎంపిడిఓ సిహెచ్ నాగార్జునరావు, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు రౌఫ్, ఆంజనేయులు, కోడూరు సుబ్రమణ్యం, మండల ప్రవీణ్ కుమార్, బి.నాగరాజు, కరీముల్లా, కసరం అరుణ, మహమ్మద్ తదితరులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 530 కేసులకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర-నందలూరు :: శనివారం స్థానిక నందలూరు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ నందు మొత్తం 530 కేసులకు శాశ్వత పరిష్కారం అందినట్లు మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కే.లత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ నందు 530 కేసులు శాశ్వత పరిష్కారం కాగా ఇందులో సివిల్ కేసులో రూ .12,05,332/-, క్రిమినల్ కేసులో రూ.7,30,700/- పరిష్కరించి ఫిర్యాదు దారులకు ఇప్పించడం జరిగినదని మరియు ఇతర క్రిమినల్ కేసులు లో రూ.2,30,670/- రూపాయలు గవర్నమెంట్‌కు జమ చేయడమైనదని తెలియజేశారు. పీ.ఎల్.సీ కేసుల లో రూ.6,55,000/- మొత్తం రూ.6,55,000/- రూపాయలు పరిష్కారం చేయడం జరిగిందని తెలియజేసారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇన్ ఇండియా బ్యాంక్ లోన్ కేసులు మొత్తం రూ. 2,93,798/- తగ్గించి మూడు కేసులు పరిష్కరించగా ఇందులో ఒక కేసులో రూ. 45ఇ000/-, రెండవ కేసులో రూ.1,36,109/- మరియు మూడవ కేసులో రూ.1,12,577/- రూపాయలు తగ్గించి కేసులు పరిష్కరించి, లబ్ధిదారులకు లబ్ది కలిగించామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, నందలూరు, పెనుగులూరు, పుల్లంపేటకు సంబంధించి సీ.ఐ, ఎస్.ఐ లు, కోర్టు కానిస్టేబుల్స్, పీ.ఎల్.వి లు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మరుపురాని మహనీయుడు ఎన్టీఆర్

ఎన్నారై టిడిపి ఆధ్వర్యంలో మినీ మహానాడు విజయవంతం

కువైట్‌లో ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు నందమూరి తారక రామారావు అని రావి వెంకటేశ్వరరావు, గోవర్ధన్ రెడ్డి, అమీర్ బాబు, అద్దేపల్లి ప్రతాప్ రాజు అన్నారు. శుక్రవారం కువైట్ నగరంలో కార్మెల్ స్కూల్ ఖైతాన్ వద్ద ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను, మినీ మహానాడు కార్యక్రమాన్ని ఎన్ఆర్ఐ టిడిపి కువైట్ ప్రధాన కార్యదర్శి మారోతు మల్లికార్జున, హవల్లి గవర్నరేట్ కోఆర్డినేటర్ ఓలేటి రెడ్డయ్య చౌదరి, ఎన్ఆర్ఐ కువైట్ అధ్యక్షుడు అక్కిలి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఆయన నేతృతంలో తెలుగుదేశం పార్టీ ప్రగతి పదంలో పయనించిం దన్నారు. ఎన్టీఆర్ మరణాంతరం పార్టీ బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకోవడం జరిగిందన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యం అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్ఆర్ఐ టిడిపి ఆధ్వర్యంలో కువైట్ నగరంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను, మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టిడిపి నాయకులు కోడూరు వెంకట్, నాగేంద్రబాబు, మల్లీ మారోతు, ఓలేటి రెడ్డయ్య చౌదరి, రెడ్డి మోహన్, శ్రీనివాసరాజు, రమేష్, ముస్తఫ్ ఖాన్, దుగ్గినేని మురళి, కేశినేని మురళి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల భూములు అన్యాక్రాంతమవుతుంటే అధికారులు పట్టించుకోరా

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : అనంతపురం గంగమ్మ తల్లి భూములు అన్యక్రాంతాలకు గురవుతుంటే అధికారులు పట్టించుకోరా అని గంగమ్మ తల్లి భూ సంరక్షణ కమిటీ సభ్యులు కొండూరు వెంకటరామరాజు, కో కన్వీనర్ చెంచర్ల ఆంజనేయులు, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ మండల అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డిలు అధికారులను ప్రశ్నించారు. గంగమ్మ తల్లి ఆలయ భూములు ఆక్రమణకు గురైన భూములను వెలికి తీయాలని 12 రోజులుగా మండల కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేస్తున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రిలే నిరాహార దీక్ష 14వ రోజుకు చేరుకుంది. . అమ్మవారి భూములు వెలికి తీసేంతవరకు రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తామని వారన్నారు. అనంతరం సిఐ వరప్రసాద్‌కు వినతిపత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో ఆలయ భూముల పరిరక్షణ కమిటీ సభ్యులు తిరుపతి శ్రీరాములు, తిరుపతి ఈశ్వరయ్య, శంకరప్ప, పివి రమణ, బాలయ్య, బిజెపి నాయకులు కొర్లకుంట కృష్ణ, మురికినాటి ఇంద్రసేన, మాజీ ఎంపీటీసీ రాజేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం:ముగ్గురు అరెస్టు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె సానిపాయ పరిధి లోని రాయవరం సెక్షన్ రోళ్ల మడుగు వద్ద 12ఎర్రచందనం దుంగలతో పాటు ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు డీఎస్పీ చెంచుబాబు ఆదేశాల మేరకు ఆర్ఐలు సురేష్ కుమార్ రెడ్డి, చిరంజీవులు టీమ్ లు సానిపాయ, తిరుపతి బేస్ క్యాంపుల నుంచి కూంబింగ్ చేపట్టారు.ఆర్ఎస్ఐ రాఘవేంద్ర సానిపాయ నుంచి బయలుదేరి గొల్లపల్లి, మల్లిమడుగు పాయింట్లు తనిఖీ చేసుకుంటూ రాయవరం సెక్షన్ వానరాసిపల్లి ఫారెస్టు బీట్ వద్ద రోళ్లమడుగు మార్గంలో వెళుతుండగా, శనివారం తెల్లవారుజామున ఊటగుంట వద్ద కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వారిని హెచ్చరించి చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, వారు దుంగలను పడేసి పారిపోయారు. అయితే తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన భాగ్యరాజ్ ((29)ని పట్టుకోగలిగారు. ఆ ప్రాంతంలో పడేసిన 12ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారి ఆచూకీ కోసం తిరుపతి బేస్ క్యాంపు అనుపల్లి వద్ద కూంబింగ్ చేస్తున్న ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ బృందానికి సమాచారం ఇచ్చారు. వీరు ఆ మార్గంలో తనిఖీలు చేస్తుండగా, ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిళ్లతో కనిపించారు. వారిని విచారించడంతో, ఊటగుంట నుంచి తప్పించుకున్నవారిగా గుర్తించారు. వారిని తమిళనాడు తిరువన్నామలై జిల్లా ఓంశివన్ (32), చిత్తూరు జిల్లా ఇరువారంకు చెందిన మొయినుల్లా (40) కనుగొని అరెస్టు చేసి, వీరినుంచి రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన వారి కోసం గాలిస్తున్నారు.వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషనుకు తీసుకుని వచ్చి కేసు నమోదు చేశారు.పట్టుబడిన 12ఎర్రచందనం దుంగలు 334కిలోలు ఉండగా, వాటి విలువ రూ.10లక్షల వరకు ఉండవచ్చునని అంచనా వేశారు. ఎస్ఐ బి.మోహన్ నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కర్ణాటక ప్రజలు మార్పును కోరుకున్నారు

విశాలాంధ్ర-పీలేరు: కర్ణాటక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా బిజెపి పార్టీకి తగినన్ని స్థానాలు లేక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోలేకపోయిందని ఆప్ ఆద్మీ పార్టీనియోజకవర్గ కన్వీనర్ ఈశ్వరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు ఇందుకు ముఖ్య కారణం వంటగ్యాస్ ధరలు,డీజిల్,పెట్రోల్ ధరలు పెరిగడం, నిరుద్యోగాన్ని కట్టడి చేయలేకపోవడం మరియు సామాన్యునికి తగిన విధంగా ఉపాధి లేకపోవడం, మతతత్వన్ని రెచ్చగొట్టడం వలన కర్ణాటకలో బిజెపి పార్టీ ఓడిపోయిందని అన్నారు. ఎప్పటికి నీతి, న్యాయమే గెలుస్తుందని అన్నారు. కర్ణాటక ప్రజలు మంచి తీర్పును ఇచ్చారని పేర్కొన్నారు.

ప్రజల సంక్షేమం కోసమే యజ్ఞ యాగాలు

విశాలాంధ్ర-రామసముద్రం: ప్రజలు సంక్షేమం సురక్షితంగా ఉండాలని సంకల్పంతోనేనని యజ్ఞ యాగాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ అచల ఆశ్రమ సభ్యులు తెలిపారు గడచిన నెల 27 నుండి ఈనెల 17 వరకు మండలంలోని దిన్నిపల్లివద్ద వెలిసిన మోరు కొండ వద్ద నిత్యం ఆశ్రమంలో పూజలు చేస్తున్నట్లు చెప్పారు భక్తులకు నిత్యం ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు శ్రీ శంకరానంద స్వామి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి హోమము 108 హోమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు దంపతులు ఎవరైనా హోమంలో పాల్గొనేందుకు ఆహ్వానితులేనని తెలిపారు

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-పీలేరు : మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోనిరుపేద 5 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలో. మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు షైక్, షాహింషా, ప్రధాన కార్యదర్శి షేక్ మోదిన్ భాష బుజ్జు). కోశాధికారి షాజహాన్ ఆఫీస్ ఇంచార్జ్ జావిద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బిజెపి పాలనలో మహిళలకు రక్షణ లేదు: మహిళా సమాఖ్య

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : బిజెపి పాలనలో మహిళలకు రక్షణ లేదని మహిళా సమాఖ్య అన్నమయ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్రమ్మ ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి సి నాగమ్మ ఆధ్వర్యంలో చిన్నఓరంపాడు పంచాయతీ, గోవిందంపల్లి పంచాయతీలో భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమిత్ర మాట్లాడుతూ మోధి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను ఎంపీ పదవి నుండి తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ ఐదు నెలలుగా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. మోదీ పదే పదే చెబుతున్న భేటీ పడావో బేటి బచావో నినాదం ఏమైందని ప్రశ్నించారు. మహిళా క్రీడాకారులకు రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి సి నాగమ్మ మాట్లాడుతూ మహిళ క్రీడాకారుల పట్ల గౌరవం కూడ లేకుండా పోలీసులు లాఠీచార్జికి పాల్పడడం పోలీసులకు మాయని మచ్చ అన్నారు. ఇప్పటికైనా మోడీ స్పందించి బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ఎంపీ పదవి నుండి తొలగించి రాజకీయాలలోకి రాకుండా అనర్హుడుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.మండల అధ్యక్షులు జ్యోతి, సహాయ కార్యదర్శి సుభద్ర, ఉపాధ్యక్షులు రోజమ్మ ,ఉప కార్యదర్శి చిన్నక్క, సిపిఐ నాయకులు తదితరులు సంతకాలు సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి ఎస్ఐగా మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లి ఎస్ఐగా మల్లికార్జునరెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన బంగారుపాలెం పోలీస్ స్టేషన్లో పనిచేశారు. అక్కడనుండి లక్కిరెడ్డిపల్లికు బదిలీపై విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టి తమ సిబ్బందితో ముందుకు సాగుతామన్నారు. సాయంత్రం వేళలో ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ప్రజల సహాయ సహకారాలు తీసుకుంటామన్నారు.

శాశ్వత అన్నదానానికి యాభైవేల రూపాయల విరాళం

విశాలాంధ్ర-నందలూరు :: చంద్రగిరికి చెందిన వాస్తవ్యులు శ్రీ సౌమ్యనాథస్వామి సేవా ట్రస్ట్‌కి శనివారం యాభై వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. నందలూరులో వెలసిన శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయానికి విచ్చేయు భక్తులకు శాశ్వత అన్నదానం కోసం శ్రీ సౌమ్యనాథ స్వామి సేవా ట్రస్ట్‌కి చంద్రగిరికి చెందిన ముకుంద ముని శేఖర్ రెడ్డి మరియు శ్యామల దంపతులు శనివారం యాభై వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి చక్రాల రామసుబ్బన్న, లంకయ్యగారి సుబ్బరామయ్య, చక్రాల సాయినాథ్, వరదయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన మహిళ సమాఖ్య కమిటి ఎన్నిక

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఓబులవారిపల్లి మండల మహిళా సమాఖ్య నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా నరసమ్మ, మండల అధ్యక్షులు చిట్వేలి జ్యోతి, సహాయ కార్యదర్శిగా సుభద్ర, ఉపాధ్యక్షులు రోజమ్మ, ఉపకార్యదర్శి మొగిలి చిన్నక్క, 21 మంది కమిటి సభ్యులుగా ఎక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ మహిళా సమాఖ్యకు మండల కమిటీలు పునాది అన్నారు. మండల సమాఖ్య ను బలోపేతం చేయాలన్నారు. మహిళలకు అండగా నిలబడి మహిళా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలన్నారు.

రక్తదానం చేయండి నిండు ప్రాణాలను కాపాడండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రక్తం దానం చేయడం వలన ఓ నిండు ప్రాణాలను కాపాడిన వారమవుతామని రాయచోటి నియోజకవర్గం యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు .శనివారం సంబేపల్లి మండలం నారాయణ రెడ్డి గారి పల్లె లో గొడ్లిండ్ల శ్రీనాథ్ జ్ఞాపకార్థం అజయ్ అశోక్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పలు రకాల వింత వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో చాలామందికి రక్తం అవసరం ఉంటుందన్నారు .గర్భిణీలకు కాన్పు సమయంలో రక్తం ఎంతో అవసరమని కొన్ని సమయాలలో రక్తం కోసం ఎంతో ఇబ్బంది పడుతుంటారు అన్నారు. అలాంటి సమయంలో యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం వల్ల నిండు ప్రాణాలను కాపాడిన వారు అవుతారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిదని ఎలాంటి అపోహలు నమ్మవద్దని యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం శ్రేయస్కరం అన్నారు. అనంతరం రాంప్రసాద్ రెడ్డి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు .అశోక్, బాల, సురేందర్ రెడ్డి, కొండారెడ్డి, అజయ్, ఓం ప్రకాష్, మరి కొందరు రక్తదానం చేశారు. దీప బ్లడ్ బ్యాంక్ దాతల నుంచి రక్తాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అహ్మద్, బిందు రెడ్డి, శంకర్ రెడ్డి, సుదర్శన్, రవీంద్ర నాయక్, విష్ణువర్ధన్ రెడ్డి, నరేంద్ర, నరేష్, కాంట్రాక్టర్ ఆంజనేయులు మాజీ ఎంపీటీసీ మదన మాజీ సర్పంచులు వెంకట్రాంరెడ్డి రంగస్వామి కడప వార్త విలేఖరి రమణయ్య కొండారెడ్డి రాజు సురేందర్ రెడ్డి ఆంజనేయులు రెడ్డి గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలను కాంగ్రెస్ శ్రేణులు జరుపుకున్నాయి. ఈనెల 10వ తేదీన జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని, అన్ని సర్వేలు వెల్లడించిన ప్రకారంగానే, కాంగ్రెస్ పార్టీ మ్యాజిక్ ఫిగర్ దాటి విజయం సాధించిందని, ఇదే విజయాన్ని రానున్న తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్ ఎన్నికలలో సైతం సాధిస్తూ 2024 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కూడా ఈ పరంపర కొనసాగిస్తామని అన్వర్ ధీమా వ్యక్తం చేశారు. బిజెపి మత రాజకీయాలకు కర్ణాటక ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, ఇదేవిధంగా దేశవ్యాప్తంగా కూడా భారతీయ జనతా పార్టీకి తగిన గుణపాఠం దక్కుతుందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ జోడోయాత్ర, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నాయకత్వం, పిసిసి అధ్యక్షుడు డీకే శివకుమార్, మాజీ ముఖ్యమంత్రి సిద్దా రామయ్య సమిష్టి కృషితో ఈ విజయం సాధించామని, ఇదే పరంపర దేశవ్యాప్తంగా కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుడిగి శ్రీను, మహబూబ్ బాషా, యూత్ కాంగ్రెస్ నాయకులు సలీం, ముజాహిద్, సోహెల్, రఫి తదితరులు పాల్గొన్నారు.

సదాశివరాయలు కాలంనాటి బావి గుర్తింపు

చరిత్రకారుడు, రచయిత బొమ్మిశెట్టి రమేష్

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లె ఎర్ర చెరువు కు సమీపంలోని పుట్టక కనుమ దిగువ భాగంలోని పడమర వైపు సదాశివరాయలు కాలం నాటి బావిని గుర్తించినట్లు రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ శనివారం మీడియాకు తెలిపారు. తిప్పిరెడ్డిపల్లె ఎర్ర చెరువు గుండా ఒకటిన్నర మైలు దూరం ప్రయాణించి ఈ బావిని కనుగొన్నట్లు బొమ్మిశెట్టి చెప్పారు. పెద్ద వంక ఆ వంకకు ఒక పిల్ల వంక కలిసే ప్రాంతానికి పడమర వైపు ఈ భావి ఉందని ఆ బావికి "వీర్ల బా డవ బావి" పేరు అని ఆయన వివరించారు. వీర్ల బాడవ బావి కి పడమర వైపు అత్యంత సుందరమైన పార్వతి దేవి విగ్రహం ఉండే దని గతంలో ఆ విగ్రహాన్ని చూసిన తిప్పిరెడ్డి పల్లె వాసి నడిపి వెంకటయ్య తనకు చెప్పారని రమేష్ తెలిపారు.ప్రస్తుతం ఆ విగ్రహాన్ని గుర్తించలేకపోయానని చెప్పారు.ఎర్ర బరక ప్రాంతంలోని వీర్ల బాడవా బావికి ఎడమవైపుగా ఆనాటి నివాస గృహాల గోడల ఆనవాళ్లు ఇప్పటికీ ఉన్నాయని చరిత్రకారుడు చెప్పారు.ఈ గోడలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయని ఆయన వివరించారు.ఎర్రబరక ప్రాంతం ప్రస్తుతం ముల్ల చెట్లతో దట్టంగా అల్లుకొని ప్రయాణించడానికి వీలు లేకుండా ఉందని రచయిత తెలిపారు.తిప్పిరెడ్డిపల్లె వాసులు నడిపి సుబ్బరాయుడు, యాపరాల చెంద్రాయుడు, ముదిరెడ్డిపల్లె సుబ్బారెడ్డి అందించిన సమాచారంతో అక్కడికి అత్యంత కష్టంగా చేరుకొని బావికి నివాస గృహాల గోడల ఆనవాళ్లు భారత పురావస్తు పరిశోధన శాఖ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి ఛాయాచిత్రాలను వాట్సప్ ద్వారా పంపించగా డైరెక్టర్ వీర్ల బా డవా బావి రాళ్ళను,నివాస గోడల రాళ్లను పరిశీలించి ఇవి సదాశివరాయల కాలం నాటివని తనకు డైరెక్టర్ చెప్పారని తెలిపారు.

కొనసాగుతున్న గ్రంధాలయ వేసవి శిబిరాలు

విశాలాంధ్ర-పులివెందుల రూరల్: స్థానిక గ్రంథాలయంలో వేసవి శిబిరాలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వేసవి సెలవులు దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరాలను ఏర్పాటు చేశారు.వచ్చే నెల జూన్ 11వ తేదీ వరకు ఈ వేసవి శిబిరాలను నిర్వహిస్తామని గ్రంథాలయ అధికారి కృష్ణకిశోర్‌కుమార్‌రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. శనివారం కథలం చెప్పడం తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. శుక్రవారం మొత్తం 41మంది విద్యార్థులు వేసవి శిబిరాలకు హాజరయ్యారన్నారు. ఈ నెల 15వ తేదీ సోమవారం వివిధ దేశాలకు చెందిన కరెన్సీ, నాణేల ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ వేసవి శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఖరీఫ్ సాగుకు ప్రణాళిక సిద్ధం: 1.92లక్షల ఎకరాలల్లో సాగు అంచనా

విశాలాంధ్ర-పులివెందుల రూరల్: వచ్చే నెలలో ప్రారంభమయ్యే ఖరీఫ్ సాగుకు సంబంధించి వ్యవసాయశాఖ ప్రణాళికను సిద్ధంచేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ మేరకు వైఎస్సార్ జిల్లాలో 1.92లక్షల ఎకరాలల్లో ఖరీఫ్ సాగు చేయనున్నట్లు వ్యవసాయాధికారులు అంచనా వేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో 64150 క్వింటాళ్ల ఎరువులు, 11784 క్వింటాళ్ల రాయితీ విత్తనాలకు ప్రతిపాదలు అందజేసినట్లు తెలుస్తోంది. అలాగే 12162క్వింటాళ్ల యూరియా, 5753క్వింటాళ్ల డిఏపీ, 2669 క్వింటాళ్ల ఎంఓపి, 3106 క్వింటాళ్ల ఎస్ఎస్‌పి, 34377క్వింటాళ్ల కాంప్లెక్సు ఎరువులు, 918క్వింటాళ్ల ఎరువులను అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఏడాది వర్షాలు కూడా ఆశాజనకంగా ఉన్నట్లు రైతులు బావిస్తున్నారు. వేసవిలోనే పదును వర్షాలు రావడం పట్ల రైతులు ఖరీఫ్ సాగుపై ఆశలు నింపుకుంటున్నారు. ఇప్పటికే పంట పొలాలు పదునుకావడంతో వేసవి దుక్కులకు రైతులు ఉపక్రమించారు. ఇక జూన్‌లో ప్రవేశించి నైరుతీ రుతుపవనాల ప్రభావం వల్ల కాస్త పదును వర్షాలు కురిస్తే రైతులు వివిధ పంటలను సాగు చేసుకోవడానికి వీలుగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. అయితే ఏటా ఖరీఫ్‌లో ప్రధాన పంటగా సాగు చేసే వేరుశనగ పంట విస్తీర్ణత తగ్గుతూ వస్తోంది. సాగుకు విపరీతంగా ఖర్చురావడం, దిగుబడికి సరైన గిట్టుబాటు ధర లభించకపోవడం, పైగా పైరు చివరి దశలో వైరస్ వెంటాడటం ఇత్యాది కారణాల వల్ల వేరుశనగ సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గుతోందని రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. ఏది ఏమైనా ఖరీఫ్‌లో వ్యవసాయం సాగించే రైతన్నలను వ్యవసాయశాఖ తగు ప్రణాళికలను తయారు చేయడం శుభపరిణామం. ఖరీఫ్‌లో సర్వం ఎదురొడ్డి విత్తనం సాగించే రైతన్నలకు ప్రకృతి అన్ని విధాలా సహకరించాలని ఆశిద్దాం.

సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న విధ్యార్థులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పౌర గ్రంధాలయ శాఖ ఆదేశాల మేరకు పట్టణంలోని బాలబాలికల గ్రంధాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో శనివారం 38మంది విధ్యార్థులు హాజరయ్యారు. ఈ సంధర్భంగా విశ్రాంత తెలుగు పండితులు వి.యం భాస్కర్‌రాజు మృతసంజీవని విద్య దాని ప్రభావం గురించి కథను విధ్యార్థులకు తెలిపారు. మహాభారతంలో కచుని చరిత్రను ఆదర్శంగా తీసుకొని నేటి విధ్యార్థులు అనుకున్నవి దీక్ష పట్టుదలతో సాధించాలని, అదే మన అభ్యుదయానికి అనువైన బాట అదే మన జాతీ కీర్తికి బావుట అని తెలిపారు. రచయిత జింకా సుబ్రమణ్యం విధ్యార్థులకు వేమనశతక పద్యాలను వాటి భావనలను తెలిపారు. జిరాఫీ చెస్ కోచ్ అరవింద్, తేజస్‌లు చెస్ ఆటలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, రెహ్మాన్‌ఖాన్, శారద తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం నుంచి పారిపోతున్న పరిశ్రమలు

ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు వెళుతున్న నిరుద్యోగులు -మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: వైసిపి ప్రభుత్వ అసమర్థ, ఆరాచక, విధానాలతో రాష్ట్రం అభివృద్ధిలో 30 సంవత్సరాలు వెనుకబడి పోయిందని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గ టీడిపి ఇన్చార్జ్ ఆ రమేష్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు.ఆయన శనివారం మండలంలోని గాలివీడు పంచాయతీలో బాదుడే బాదుడు ,రచ్చబండ ,ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అరాచక అసమర్థ విధానాలతో రాష్ట్రంలో పారిశ్రామికంగా పెట్టుబడులు పెట్టాలంటేనే భయపడుతున్నారని, అంతేకాక ఉన్న పరిశ్రమలు కూడా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వంలో ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగు లందరూ ఇతర రాష్ట్రాలకు ఉపాధి కోసం వెళుతున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలోని నలమూలల పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించామని పేర్కొన్నారు .అంతే కాకుండా ప్రతినెల నిరుద్యోగ భృతిని కూడా అందజేశామని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉన్నదని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతు న్నారని తెలిపారు. గత టీడీపి ప్రభుత్వం రైతులకు అవసరమైన పైపులు, స్పింకలర్లు,డ్రిప్పులు,మోటార్లు, ఎరువులు, విత్తనాలను సబ్సిడీ రూపంలో అందించి ఆదుకున్నదని తెలిపారు. ఈప్రభుత్వం లో అన్ని వర్గాల వారికి అన్యాయం జరుగుతున్నదని ఈ ప్రభుత్వాన్ని దగ్గరలోని ఇంటికి పంపించే రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ప్రజల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మందపాటి రవీంద్రబాబు,మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య,మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్,చిన్నపరెడ్డి,ప్రభాకర్ నాయుడు, మాజీ వర్ఫ్ బోర్డ్ మెంబర్ మహబూబ్ బాషా,మండల టిడిపి ఉపాధ్యక్షుడు శివప్ప నాయుడు,మండల టిడిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి, జక్రియ,ప్రభాకర్ రెడ్డి, పెద్ద రెడ్డి, రాఘవులు,మీటే నాయక్, శేఖర్ రెడ్డి,కదిరి రెడ్డి నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో దేశమంతటా కర్నాటక ఎన్నికల ఫలితాలే:తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వచ్చే ఎన్నికల్లో దేశమంతటా కర్నాటక ఫలితాలే వస్తాయని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి స్పష్టంచేశారు. మోదీ వ్యతిరేక విధానాలకు కన్నడిగులు కత్తెరేసి కాంగ్రెస్‌కు పట్టం కట్టడం ఓ తార్కాణమన్నారు. ఈ ఎన్నికల ఫలితాలను చూస్తే ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీకి డిపాజిట్లు కూడా దక్కవని వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ తాము మొదట నుంచి కర్నాకలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఊహించామన్నారు. తాము ఊహించిందే కన్నడిగులు నిజంచేశారన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ గెలుపు దేశ రాజకీయాలకు మలుపు అన్నారు. కర్నాటక ఎన్నికల ఫలితాలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రభావం చూపుతుందన్నారు. ఈ ఏడాది జరుగబోయే రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో పాదయాత్ర సత్ఫలితాలను ఇచిందనడానికి కర్నాకట ఫలితాలు నిదర్శనమన్నారు. వచ్చే ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో జరుగబోయే అటు అసెంబ్లీ ఇటు లోక్‌సభ ఎన్నికల్లో కూడా కర్నాటక ఎన్నికల ఫలితాతు తీవ్రప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. రాగల రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ పూర్వవైభవం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. దేశమంతటా బీజేపీ ప్రభుత్వానికి ఎదురుగాలి వీస్తోందన్నారు. ఇందుకు మోదీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధనాలు ఓ ఉదాహరణ అన్నారు. జీఎస్టీ అమలు చేయడం ద్వారా పేదలు, సామాన్యులు, మధ్య తరగతి పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇకపోతే నిత్యావసరాల ధరలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ సిలెండరు ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. బీజేపీ అధికారం చేపట్టేనాటికి సిలెండరు ధర రూ.700లు ఉండేదని, ఈ 8ఏళ్ల బీజేపీ పాలనలో రూ.1200లు చేరిందన్నారు. ఈ తరహా పెంపుదల చూస్తే ముస్ముందు వంట గ్యాస్ సిలెండరు ధరలు మరింత ప్రియమయ్యే అవకాశం స్పష్టమవుతోందన్నారు. ఏపీ ప్రజలు కాంగ్రెస్‌పార్టీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. ముఖ్యమంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యత, కడపకు ఉక్కు పరిశ్రమ, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, దుగరాజపట్నం ఓడరేవు, అన్నిటి మించి రాయలసీమ, ఉత్తరాంధ్ర వెనుకబడిన జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహాలో అభివృద్ధి ప్యాకేజీ ఇవన్నీ నెరవేరుతాయన్నారు. కాబటి కర్నాటక తరహాలోనే ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా కాంగ్రెస్‌పార్టీకి పట్టంకడతారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

ఇందిరమ్మ కాలనీలో "ఇదేంఖర్మ" రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నాయకులు

నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలం - ప్రభుత్వ విధానాలపై వ్యతిరేకంగా ఇంటింటికి కరపత్రాలు

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరునియోజకవర్గఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండలం లోని ఇందిరమ్మ కాలనీలో "ఇదేంఖర్మ" మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు, ఇంటిపన్ను, చెత్తపన్ను,ఆర్టీసిచార్జీలు పెంచి ప్రజలపై అదనపు భారం మోపుతూ పేదోడి నడ్డి విరుస్తుందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతుంటే వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే కార్యక్రమం చేపట్టి రైతు మెడకు ఉరితాడుగా మారనుందని వారు విమర్శించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాక యువతకు ఉపాదిలేక నిత్యావసర ధరలు అదుపు చేయలేక రాజధానిలేని రాష్ట్రంగా చేయడం మూడు రాజధానుల పేరుతో ప్రజల మైండ్ డైవోడ్ చేయడం జగన్మోహన్ రెడ్డికి అలవాటుగా మారిందని వారు విమర్శించారు.నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, వైసిపి ప్రభుత్వ నాలుగేళ్ళ అధికారంతో ప్రజలు విసిగి వేసారి పోతున్నారని ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు వినిపిస్తు న్నాయని,ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయం అన్నారు.రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడం,పీలేరు నియోజక వర్గంలో కిషోర్ కుమార్ రెడ్డి విజయం సాదించడం తథ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, పురం రామ్మూర్తి, దళవాయి సురేష్ కుమార్ రెడ్డి,(కంచిసూరి) పసుపులేటి లక్ష్మీకర యల్లెల రెడ్డెప్పరెడ్డి,కొత్తపల్లి శ్రీనాధరెడ్డి,జాఫర్, ఎన్ అమర నాదరెడ్డి, ఎన్ వెంకట రమణారెడ్డి, గంగా ధరరెడ్డి,నల్లారి రియాజ్, వసంతల రాజా,వైస్స్ ఖాదర్, ముబారక్, షౌకత్,నూనెవాండ్ల పల్లి పవన్ కుమార్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, సిద్దారెడ్డి చాకలిరెడ్డెప్ప,౼ ఒడ్డిప్రసాద్,చలపతి,రాజశేఖర్, మురళి, షామియానా జయన్న,కృష్ణయ్య, పురుషోత్తంరెడ్డి, హనీఫ్, అబ్దుల్లా, అమర నాదరెడ్డి, కప్పరం చంద్రయ్య, నాగరాజా,గోవర్ధన్ రెడ్డి, సుభాష్, బందార్లపల్లి బాబురెడ్డి, అబీద్,హేమంత్ రెడ్డి,మహేష్ రెడ్డి,దాము, సోము,కిరణ్,మల్లి, రజనీ,రాజేష్,పుట్టా రాజశేఖర్ రెడ్డి, చిన్న రెడ్డెప్పరెడ్డి, మస్తాన్, రమణ,రెడ్డిముని, సుబ్బయ్య,రహంతుల్లా, అబ్బవరం సురేష్ ఇందిరమ్మ కాలనీ రాజశేఖర్ శ్రీనివాసులు,నివాస్ రెడ్డి,రాజేష్,కిరణ్, లడ్డు,శివ,తేజు, చిరంజీవి, అప్పస్వామి, రమణ,భాస్కర, మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు,అనుబంధ సంఘాలు,నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. శనివారం పట్టణంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన అనంతరం మున్సిపల్ కమీషనర్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రొద్దుటూరు నియోజికవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. రూ.53కోట్లతో మార్కెట్ నిర్మాణం, రూ.120కోట్లతో సురక్షిత మంచినీటి పథకం, రూ.53కోట్లతో రామేశ్వరం-ఆర్టీపీపీ రోడ్డు, రూ.65కోట్లతో మొదటి విడత వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల పనులు, దాదాపు రూ.4కోట్లతో గాంధీపార్క్ అభివృద్ధి, రూ.24కోట్లతో ఆర్ట్స్ కళాశాల నూతన భవణాలు, రూ.160కోట్లతో ప్రధాన కాలువల ఆధునీకరణ పనులు త్వరలో చేపడ్తామని, అలాగే రూ.120కోట్లతో పైప్‌లైన్ల మార్పులను త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధి చూస్తూ విమర్శలు చేయడం ప్రతిపక్షాలకే చెల్లు అన్నారు. ఎన్నికలు ఏడాది కాలం ఉన్నందున అరోగ్యకరమైన రాజకీయాలు చేయాలని ప్రతిపక్షాలకు హితవుపలికారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, నాగరాజు, రాయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైకాపా ప్రభుత్వంది ఆరాచక పాలన:పుట్టా

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని ముడమాల పంచాయతీలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ ఇంచార్జ్ పుట్టాసుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో పర్య టించి ఇంటింటికి తిరుగుతూ వైకాపా ప్రభు త్వంలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను వివరించారు. అనం తరం ప్రజల సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనం తరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అరాచక అవినీతి పాలనను కొనసాగుతుందని, దౌర్జన్యాలు, భూకబ్జాలకు పాల్పడుతు న్నారని అన్నారు. ఇసుక, మద్యం కుంబకోణంలో నాయకులు ఉన్నారని ఆరోపించారు. ఏ గ్రామానికి వెళ్లిన వైకాపా పాలనతో ప్రజలు విసిగిపోయారని, తమకు అపూర్వ స్పందన వస్తుందని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తధ్యం అన్నారు. అదేవిధంగా ముడమాల గ్రామానికి సొంత నిధులతో ఆర్వో ప్లాంట్, గ్రామానికి కావాల్సిన అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. వైకాపా ప్రభుత్వం విధ్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. విద్యుత్, ఆర్టీసీచార్జీలు, పన్నులు, పెట్రోల్, నిత్యావసర ధరల బాదుడుతో ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. అందరూ ఆదరించి ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువులతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి, మిల్ శ్రీనివాసులు, మల్లెపల్లె సర్పంచ్ భర్త నారాయణ యాదవ్, రమణాయాదవ్, దుగ్గిరెడ్డి రమణారెడ్డి, వీరయ్య, పూజశివయాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రమేష్, చెవుల వెంకటేశ్వర్లు, రామసుబ్బారెడ్డి, నాగయ్యయాదవ్, నరసింహులు గౌడ్, సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హేమంత్ ఆచారి మృతికి గిడుగు రుద్రరాజు నివాళి

విశాలాంధ్ర-పీలేరు :-పీలేరు నియోజకవర్గ ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు హేమంత్ ఆచారి నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం దురదృష్టకరమని ఏపిసిసి అధ్యక్షులు శ్రీ గిడుగు రుద్రరాజు గారు విచారం వ్యక్తం చేశారు.హేమంత్ ఆచారి మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు.

శ్రీ వజ్రాల సుంకలమ్మ దేవత తిరణాల

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక చెరుకట్ట వద్ద వెలిసిన శ్రీ వజ్రాల సుంకలమ్మ దేవత తిరణాల నేటి నుంచి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో పూజ పునస్కారాలు అమ్మవారిని ప్రత్యేక అలంకరణ లో భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. తిరుణాల సందర్భంగా శనివారం స్థానిక ఎమ్మెల్యే పి.రవి రెడ్డి చేతుల మీదుగా 6 పళ్ళ విభాగం ఎద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలకు మొదటి బహుమతి రూ.50000 రెండో బహుమతి రూ.40000 మూడో బహుమతి రూ. 30000 నాలుగో బహుమతి రూ. 20,000 ఐదో బహుమతి రూ.10000 ఆరువ బహుమతి రూ 5000 ఎడ్ల యజమానులకు అందిస్తారు. అంతకుముందే ఆలయ అర్చకులు కమిటీ నిర్వాహకులు చవ్వారెడ్డి రామసుబ్బారెడ్డి. సియస్ నారాయణ రెడ్డి. చవ్వారెడ్డి గంగాధర్ రెడ్డి. రహమతుల్లా. ఎమ్మెల్యే పి.రవిరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు నిర్వాహకులు సాంప్రదాయ బద్దంగా ఎమ్మెల్యే రవి రెడ్డికి శాలవాలతో పూలదండలతో ఘనంగా సత్కరించారు.14వ తేదీన ఆదివారం సీనియర్ విభాగం ఎడ్ల బండలాగుడు పోటీలు మొదటి బహుమతులు రూ.1.50.000 రెండో బహుమతి రూ1.00.000 మూడో బహుమతి రూ.75000 నాలుగో బహుమతి రూ.50000 ఐదో బహుమతి 25000 ఆరో బహుమతి రూ. 15000 ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ రాజుపాలెం ఎంవి సుబ్బారెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి నగర్ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాస్ రెడ్డి మహమ్మద్ సాదిక్ (నారద బ్రదర్స్) రాష్ట్ర ఆర్టికల్చర్ సభ్యుడు ప్రసాద్ రెడ్డి నగర కోఆపరేటివ్ సభ్యుడు పైజుల్ ఇర్ఫాన్ భాష, ఆర్‌విన్‌ఆర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు ప్రధాన ఆయుధం కరాటే

విశాలాంధ్ర -పులివెందుల రూరల్: ఆత్మరక్షణకు ప్రధాన ఆయుధం కరాటేనని ట్రాఫిక్ ఎస్ఐ హాజీవలి అన్నారు. శనివారం స్థానిక ఉర్దూ పాఠశాలలో నిర్వహించిన బెల్ట్ టెస్ట్ పోటీలలో యువ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు బెల్ట్ టెస్ట్ లలో ప్రతిభ కనబరిచారు. కరాటేలో వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిధులుగా హాజరైన పులివెందుల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ హాజీ వల్లి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతుల మీదగా విద్యార్థులకు బెల్ట్‌లు ప్రదానం చేసి అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఆత్మ రక్షణ విద్యా ర్థులకు, బాలికలు, మహిళలకి ఎంతో అవసరమని, కరాటే ఆత్మ రక్షణ కోసం ఒక ఆయుధం లాంటిది అని, ఏవైనా ప్రమాదాలు సంభ వించే సమయాలను పసిగట్టి ప్రమాదాల బారినుండి రక్షించు కునేందుకు ఇంకా మంచి ప్రతిభ కనపరిచి అత్యున్నత స్థాయికి చేరాలని కోరారు. కార్యక్రమంలో యువ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ దినేష్,గంగాధర్. మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-పీలేరు : మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోనిరుపేద 5 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలో. మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు షైక్, షాహింషా, ప్రధాన కార్యదర్శి షేక్ మోదిన్ భాష బుజ్జు). కోశాధికారి షాజహాన్ ఆఫీస్ ఇంచార్జ్ జావిద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బిజెపి పాలనలో మహిళలకు రక్షణ లేదు: మహిళా సమాఖ్య

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : బిజెపి పాలనలో మహిళలకు రక్షణ లేదని మహిళా సమాఖ్య అన్నమయ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్రమ్మ ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి సి నాగమ్మ ఆధ్వర్యంలో చిన్నఓరంపాడు పంచాయతీ, గోవిందంపల్లి పంచాయతీలో భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమిత్ర మాట్లాడుతూ మోధి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను ఎంపీ పదవి నుండి తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ ఐదు నెలలుగా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. మోదీ పదే పదే చెబుతున్న భేటీ పడావో బేటి బచావో నినాదం ఏమైందని ప్రశ్నించారు. మహిళా క్రీడాకారులకు రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి సి నాగమ్మ మాట్లాడుతూ మహిళ క్రీడాకారుల పట్ల గౌరవం కూడ లేకుండా పోలీసులు లాఠీచార్జికి పాల్పడడం పోలీసులకు మాయని మచ్చ అన్నారు. ఇప్పటికైనా మోడీ స్పందించి బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ఎంపీ పదవి నుండి తొలగించి రాజకీయాలలోకి రాకుండా అనర్హుడుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.మండల అధ్యక్షులు జ్యోతి, సహాయ కార్యదర్శి సుభద్ర, ఉపాధ్యక్షులు రోజమ్మ ,ఉప కార్యదర్శి చిన్నక్క, సిపిఐ నాయకులు తదితరులు సంతకాలు సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి ఎస్ఐగా మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లి ఎస్ఐగా మల్లికార్జునరెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన బంగారుపాలెం పోలీస్ స్టేషన్లో పనిచేశారు. అక్కడనుండి లక్కిరెడ్డిపల్లికు బదిలీపై విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టి తమ సిబ్బందితో ముందుకు సాగుతామన్నారు. సాయంత్రం వేళలో ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ప్రజల సహాయ సహకారాలు తీసుకుంటామన్నారు.